నిడదవోలు సర్వేశ్వరరావు



జననం : 10–2–1932

జన్మస్థలం : ఇచ్ఛాపురం,
శ్రీకాకుళం జిల్లా.

పాఠశాలలో విద్యాభ్యాసం } విజయనగరం, కాకినాడ, మద్రాసు

కళాశాల విద్యాభ్యాసం } మద్రాసు

ఉద్యోగం : ఎ.సి. కాలేజ్, గుంటూరు 1954-55
ప్రాచ్యలిఖిత అముద్రిత గ్రంథాలయం, మద్రాసు విశ్వవిద్యాలయం 1956-58. వివేక వర్ధనీ కళాశాల, హైదరాబాదు 1960-1991

వివాహం : 1963

భార్య : శ్రీమతి మహాలక్ష్మి

సంతానం : ఇద్దరమ్మాయిలు

సాహిత్య వ్యాసంగం :

1. లెస్టర్. బి.పియర్సన్ "డెమొక్రసీ ఇన్ వరల్డ్ పొలిటిక్స్" తెలుగు అనువాదం
2. "క్రాన్" క్రైస్తవ మత గ్రంథానికి తెలుగు అనువాదం
3. రేడియో ప్రసంగాలు
4 అముద్రిత గ్రంథ సంస్కరణలు
5. గీత రచనలు

జ్యోతి స్వరూపా అయ్యప్ప

పారిజాతమాల

(అయ్యప్ప భక్తి గీతమంజరి)



గీత రచయిత : నిడదవోలు సర్వేశ్వరరావు

క్యాసెట్లయిన నా రచనలు

1. తరంగిణి—వాల్యూం - 2. XI 8206 Stereo
"అయ్యప్పస్వామి భక్తి గీతాలు" గానం : డాక్టర్ జేసుదాసు

2 తరంగిణి - వాల్యూం - 9 XI 892206 Stereo
"అయ్యప్పస్వామి భక్తి గీతాలు" గానం : డాక్టర్ జేసుదాసు

3. శ్రీనివాస వీడియో-ఆడియో-మద్రాసు. 4 DXL 0046
అయ్యా అయ్యా అయ్యప్పా గానం : నాగూర్ బాబు గారు (మనో)

4 సంగీతా - 4 ECDB 7731
"శ్రీ రాఘవేంద్ర గీతామృతం" గానం : శ్రీమతి ఎస్. జానకి

5. సుప్రీం ఎంటర్‌ప్రైజెస్ SED 051
"నమో గణేశా" గానం : శ్రీమతి శోభారాజు, శ్రీ డి. సుబ్బారాయుడు

6 బాలాజీ ఆడియో వీడియో 1047 "గణపయ్యా రావయ్యా"
గానం : శ్రీ డి. సుబ్బారాయుడు, శ్రీ వి. అవతార లక్ష్మి

7 బాలాజీ ఆడియో వీడియో 1046 "గణపతి సదాస్మరామి"
గానం : శ్రీ పారుపల్లి రంగనాథ్, శ్రీ డి. సుబ్బారాయుడు, శ్రీమతి వి అవతార లక్ష్మి

8 బాలాజీ ఆడియో వీడియో క్యాసెట్ - 9
గానం : శ్రీ డి. సుబ్బారాయుడు, శ్రీమతి శశికళ, శ్రీమతి శారద, కుమారి మణిశర్మ మొ॥

9 తరంగిణి మ్యూజిక్ c.45, tam gba, tgu, 249.
శరణ తరంగిణి గానం : జేసుదాసు

జ్యోతి స్వరూపా అయ్యప్పా

పారిజాతమాల

(అయ్యప్ప భక్తి గీతమంజరి)

గీత రచన

నిడదవోలు సర్వేశ్వర రావు

మకరజ్యోతి
కల్చరల్ అండ్ డివోషనల్ అసోసియేషన్
3-4-514/7, బర్కత్‌పురా,
హైదరాబాదు 500 027
Phone : 662350

జ్యోతి స్వరూపా అయ్యప్పా

పారిజాతమాల

PARIJATAMALA
(Devotional Songs on Lord Ayyappa)

(అయ్యప్పస్వామి భక్తిగీతమంజరి)

ప్రథమ ముద్రణ 1993: 1000 ప్రతులు

వెల రూ. 20=00

ప్రతులకు:
మకరజ్యోతి
కల్చరల్ అండ్ డివోషనల్ అసోసియేషన్
3-4-514/7, బర్కత్‌పురా,
హైదరాబాద్-500 027
Ph: 27610497

ప్రింటర్స్ :
గాయత్రి ఆర్ట్ ప్రింటర్స్,
5-9-33, బషీర్‌బాగ్, హైదరాబాద్.
Phone : 230210

జ్యోతి స్వరూపా అయ్యప్పా

అంకితము



భూతనాథ సదానంద
సర్వభూత దయాపరః
రక్ష రక్ష మహాబాహూ
శాస్తే తుభ్యం నమోనమః

నాఅభీష్ట దైవమైన అయ్యప్ప స్వామి చరణార
విందములకు ఈ

పారిజాతమాల
నాతలపుల పూమాల
స్వామి! నీ ఎద మెరిసే
నా భక్తి గీతమాల--

నిడదవోలు సర్వేశ్వరరావు

జ్యోతి స్వరూపా అయ్యప్ప

Padmashree Dr. K.J. Yesudas

For the devotional Service
of lord Ayyappa My great-
writer Nadathavolu Sarveswa-
ara Rao is So keen on starting
Makara Jhyothi Trust and with
that he is releasing a Valuable
book entitled Parijatha Mala.

May god lord Ayyappa
bless him & his family for his
devotional Venture

Yours

పారిజాతమాల

చిరంజీవి సర్వానికి ఆశీస్సులు

నీ'పారిజీతమాల' చదివాను

* * *

ఒడలు పులకించింది.

నేత్రాలు అర్ధనిమీలితాలయ్యాయి.

వీనులకు క్యాసెట్లు విందుచేశాయి

మేను పరవశించింది.

* * *

శబరి గిరీశ ధ్యానాభ్యాసవశీకృతమైన నీమనసరస్సు నుండి

ఉద్భవిల్లిన భక్తి భావతరంగాలే నీగేయాలు.

* * *

ఇది భక్తిరసాయనం.

గేయ రచనా శిల్పివి.

గేస్తురాలు మహాలక్ష్మి శ్రీమతీ, ధీమతి.

గానం ఆమెది గీతం నీది.

* * *

పరిమళము చెడదు నీకృతి
నిరతము అయ్యప పదార్చనీయులకుమనో
హరమగు, దివినుండి మహా
ధరణిని కృష్ణుడు నిలిపిన దామముకతనేన్

నీకృతి
హిమకరజ్యోతి.
మకరజ్యోతి
కరజ్యోతి

స్వామియే శరణం
14.11.93, హైదరాబాద్

సుందరేశ్వర రావు.
అన్నయ్య

SWAMIYE SARANAM AYYAPPA

Being a devotee of Lord Ayyappa, I am happy that Sri Sarveswara Rao is bringing out a book entitled 'Parijathamala' (Devotional Songs on Lord Ayyappa). May Lord Ayyappa shower his blessings on him and his family.

Madras,
11-11-93.

Sd./-
JAYASUDHA KAPOOR

విషయసూచిక

ముందుమాట

1983లో పద్మశ్రీ డాక్టరు కే.జె. ఏసుదాసుగారు అయ్యప్పస్వామి భక్తిగీతాలు వ్రాయటానికి నన్ను త్రివేంద్రం పిలిపించారు. వ్యవధి ఎక్కువ లేనందువల్ల విమానంలో రమ్మని రెండు రోజులలో పాటలు పూర్తి చెయ్యాలని చెప్పారు. వారిచ్చిన బాణీలకు పాటలు వ్రాశాను. అప్పటికి నాకు అయ్యప్పస్వామిని గూర్చి ఏమీ తెలీదు. అయినా పాటలు రమణీయంగా వ్రాయటం గమనించి 'అయ్యప్ప దయా, పూర్వజన్మ సుకృతం ఉండటం వల్లనే మీరిలా వ్రాయగలిగారు' అనిమెచ్చుకున్నారు. ఆయన అప్పుడు దీక్షలో ఉన్నారు. ఆ సందర్భంగా వెలువడిన తరంగిణి వారి Vol.2 కేసట్టు ఈనాటికీ సర్వజనాదరణ పొందటం నా అదృష్టం.

ఆ తరువాత మద్రాసులో 1989లో తరంగిణి కేసట్టు నా పాటలతో వెలువడింది. ఆ సందర్భంలో స్వామిదీక్ష తీసుకోవటం జరిగింది. మొదటిసారి నా పాటలు దాసన్నగారు (ఆయన్ని ఆత్మీయులు పిలిచేపేరు పాడి రికార్డు చేస్తున్నప్పుడు నాలో నాకే తెలియని అయ్యప్పస్వామి మీద అచంచలమైన భక్తివిశ్వాసాలు ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం దీక్ష తీసుకుని సతీసమేతంగా స్వామిని దర్శిస్తున్నాను. జీవితాంతం ఇలా కొనసాగాలని స్వామిని వేడుకుంటున్నాం.

ఈ సంవత్సరం దాసన్నగారి శరణ తరంగిణి నా పాటలతో వెలువడింది. తరంగిణి సంస్థ నా కిచ్చిన ఈ అవకాశ ప్రభావం వల్లనే మద్రాసు శ్రీనివాసా ఆడియో విడియో వారు అయ్యా అయ్యా అయ్యప్పా అనే పేరుతో మనూగారు (నాగూర్‌బాబుగారు) గానం చేయగా నా

పాటలు కేసట్టు వెలువరించారు. ఆ తరువాత సుప్రీం వారికి, బాలజీ వారికి, సంగీతవారికి దైవగీతాలు వ్రాయగా కేసట్ల రూపంలో అవి విడుదల అయ్యేయి. వాటి వివరాలు ఈ పుస్తకంలో వేరొకచోట ఇచ్చాను.

తరంగిణి వారికి నేను వ్రాసిన పాటలు రెండు మూడు కేసట్లుగా దాసన్నగారి సుమధురగానంతో వెలువడవలసి ఉన్నాయి ఆముద్రిత గ్రంథాల్లాగ.

నేను గొప్ప గీతరచయిత కావాలని మానాన్నగారు కళాప్రపూర్ణ శ్రీ నిడదవోలు వేంకటరావుగారు నాగురించి శతకంలో ఇలా అన్నారు..

ఆ సమ రీతి తాను వెలుగొందు ఎటులయినయ్యేతా
వాసిని గాంచినాతడును వాగ్గరిమంబు తెలుంగునన్ నుప
న్యాసకు డౌచు గేయరచనాధ్యుడునై తనరారె పాటలం
ఆ సరి లేని రీతి ప్రజలందరు మెచ్చుగ వేంకటేశ్వరా

ఇది నిజం కావటం అయ్యప్పస్వామి దయవల్లనే. చిన్న నాటినుండి హిందీ ట్యూన్లకి తెలుగు పాటలు వ్రాయటం, అవి మద్రాసు 'బాలానందం'లో రేడియోలో మా చెల్లెలు జోగాబాయి పాడటం, అవి బహుజనాదరణ పొందటం ఆకాలంలో చాలామందికి తెలుసు. ఆకాశవాణిలో హాస్యయుత ప్రసంగాలు చేశాను. కాలేజీల్లో పనిచేస్తున్న రోజుల్లోను, ఇతరత్రా నేన విసిరిన ఛలోక్తులు ఇతరులు ఇప్పటికీ జ్ఞప్తిచేస్తూవుంటారు. నా బాధలు మరచిపోయి ఎప్పుడూ అందరితో సరదాగా ఉండటమే దానికి కారణం. ఏదైనా ఈజీగా తీసుకోవటం, అసలు సీరియస్‌గా ఉండకపోవటం నాకలవాటు. అందరినీ ఆనందపరచడమే నా ప్రధానాశయం. నాకు మొహమాటం ఎక్కువ. నాగురించి నేను ఎవ్వరితో ఎప్పుడూ చెప్పుకోలేదు. చాలా అంతర్ముఖుణ్ణి. ఈనాడు ఈ భక్తిగీతాలతో వెలుగులోకి వస్తున్నాను. దీనికికూడా అర్ధాంగి మహాలక్ష్మి కారణం. దేవులపల్లి కృష్ణశాస్త్రిగార్కి పాటపాడించు సతి ఊర్వశి అయితే నాకు మా శ్రీమతి పాట వ్రాయించు సఖి అయింది. ఆమధ్య అనారోగ్యం పాలయి వ్రాయలేని స్థితిలోవున్నపుడు తన ప్రోద్బలంతో నేను పాటలు చెబుతూవుంటే ఆమే వ్రాసింది.

నా పాటలు బాణీలు అంతర్ విశ్వవిద్యాలయ పాటల పోటీలలో ప్రథమ బహుమతి పొందేయి. దాశరథిగారి 'మాట్లాడని మల్లెమొగ్గ', విద్వాన్ విశ్వంగారి పెన్నేటి పాటలో 'అదేపెన్న అదేపెన్న'గేయాలకి నేను కూర్చిన బాణీలు ఆ కాలంలో తెలియనివారు లేరు. అవి నావీ అని ఎప్పుడూ ఎక్కడా చెప్పుకోక పోవడం వల్ల వారి వారి స్వంత బాణీలుగా చెప్పుకుంటూ ఎందరో గానం చేసి మెప్పుపొందారు. నాకు సంగీతం రాదు. గొప్ప సంగీత దర్శకుణ్ణి కావాలని చిన్ననాటి నుండి ప్రగాఢ కాంక్ష. అది భక్తి గీతరచనా వ్యాసంగంగా పరిణమించడం విధివిలాసం.

ఈ పుస్తకానికి 'పారిజాతమాల' అని పేరుపెట్టడం దైవ సంకల్పితం. మా స్వామి నా కలలో కనబడి ఈ నామం స్ఫురింపజేశారు. 'పారిజాతమాల' అయ్యప్పస్వామి కెంతో ప్రీతికరం.

నా అయ్యప్ప భక్తి గీతాలు చాలా మంది పుస్తకాలలో ప్రచురించి నా పేరైనా చెప్పకుండా లబ్ధి పొందారు. ఈ పుస్తకం అచ్చు వేయడంలో అది కూడా ఒక కారణం.

శ్రీ సుదర్శనరెడ్డిగారు స్థాపించిన 'స్వరాంజలి (భక్తి సంగీత ఆర్కెస్ట్రా) తరపున సర్వశ్రీ డి. సుబ్బారాయుడు, పి.వి. సుబ్బారావు, పి. బాలకామేశ్వర రావు మున్నగు మధుర గాయకులు నా పాటలు ఎన్నో

చేటల లపాడి శ్రోతలను ఆనందింప జేస్తున్నారు. వారికి నా కృతజ్ఞతలు.

పద్మశ్రీ డాక్టరు K.J. ఏసుదాసుగారితో పరిచయమైన మహద్భాగ్యానికి కారకులు N.S.R.A.లో పనిచేస్తున్న శ్రీ పోచిరాజు వెంకటేశ్, విజయన్ గార్లు, వారికి నా కృతజ్ఞతలు.

ఏ ముద్రణకైనా అర్థ బలం అత్యవసరం. శ్రీమతి జయసుధ కపూర్ ఆర్థికంగా సాయపడ్డారు. వారికి నా కృతజ్ఞతలు. నామీద అభిమానంతో అమూల్యమైన అభిప్రాయము లిచ్చిన ఏసుదాసుగార్కి, మా పెద్దన్న గారు నిడదవోలు సుందరేశ్వరరావుగార్కి, జయసుధకపూర్ గార్కి నా కృతజ్ఞతాంజలులు. ప్రకటనలిచ్చి నాకు సహాయపడిన వారికి నాధన్యవాదములు. సకాలంలో ముద్రించి యిచ్చి మాకెంతో సాయపడిన గాయత్రి ఆర్ట్సు ప్రింటర్సు అధిపతి శ్రీ గోపాలకృష్ణగారికి నా ధన్యవాదాలు.

1991 సంవత్సరములో మకరజ్యోతి (సాంస్కృతిక భక్తి సమాజము) అనే సంస్థను నెలకొల్పేను. దానికి హితవరులు ఏసుదాసు గారు, జయసుధగారు. దాని ఆశయాలు ఈ పుస్తకంలోనే పొందు పరిచేను. ఈ జీవితం అయ్యప్పస్వామి సేవలోనే గడిచి పోవాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నాను.

స్వామియే శరణం అయ్యప్ప

హైదరాబాదు
14.11.1993

నిడదవోలు సర్వేశ్వర రావు
గీత రచయిత

భక్తిగీతాలు I

(ఈ క్రింది 10 గీతాలు పద్మశ్రీ డాక్టరు కే. జే. ఏసుదాసుగారు 1983లో ప్రప్రథమంగా తెలుగులో గానం చేసిన తరంగిణి వారి Vol-2 క్యాసెట్ లోనివి)

1

స్వామియే శరణమయ్యప్ప- అయ్యలో శరణమయ్యప్ప
మాలను మెడవేసి నియమాలు పాటిస్తూ
కొండలన్నీదాటి దాటి అయ్యనే చూడాలి
సంపదలా-సౌఖ్యాలా-భాగ్యాల-శబరిమల
మణి కంధరుడుండే తావు భక్తులు
శతకోటి మొక్కుబడి చెల్లించగ వచ్చారు
శరణం అని పడి వచ్చారు.
ఓ అయ్యా! మా అయ్యా! బాబయ్యా! పెద్దయ్యలో
శరణు శరణు శరణు శరణు శరణు శరణు స్వాములో

గౌరీశుని చిన్నితనయుడా కలికాల సంభవుడా
పంబానదీ తీరానా పుట్టిన వాడవు నీవయ్యా
వేటకి వెళ్లగా -వేటలో రాజాకు
కనిపించె ఈ బాబు కనుల పండుగా ॥ ఓఅయ్యా ॥

విలువిద్యా వీరుండై వీరమణి కంఠుండై
పులివాహనా రూఢుడై ఆ మహిషీ మర్దనుడై

వెలిసెను మాకోసం దర్శనం మాకోసం
చూస్తే చాలయ్యా ఆ విగ్రహం || ఓఅయ్యా ||

ముడుపు మూట తలమీద పెట్టుకొని
కరిమల నీలిమల ఎక్కుతూ దాటుతూ
పద్దెనిమిది మెట్లు మెట్టుతూ భక్తితో
శరణం శరణంటూ పాడుతూ వచ్చేరు
మోక్షమియ్యి అయ్యా ముక్తి నియ్యి ఆడుతూ పాడుతూ
వచ్చేటి భక్తులకూ అభయమియ్యి ||ఓఅయ్యా ||

2

స్వామి గీతాలె పాడెదను నారద తుంబుర ధోరణిలో
జపమాల లేదండి చేతిలో మంద్ర శృతిమీటె తంబురగానీ
స్వామి అయ్యప్ప స్వామి శబరిగిరి స్వామీ ||స్వామి ||

ప్రాతఃకాలాన పుణ్యక్షేత్రాన బంగరు నేలపై కూర్చుని
స్వర్ణగిరినాథ అయ్యప్పానిన్నే పుణ్యాక్షర గీతం పాడి
ఏదో దివ్యాను భూతిని పొంది ||స్వామి ||

మనుషులొకటన్న సత్యం నాకు మణికంధర స్వామి శలవిచ్చె
మదమాత్సర్యాలు వలదే వలదని హితోపదేశం గావించే
మహితోపదేశం గావించే || స్వామి ||

ఉపదేశసారాలు నన్నెంతో కదిలించె నాలోని భావాలు రేపి
ఈ విశ్వమంతా నీనామస్మరణే మారుమ్రోగేలాగ చేతు
మారు మ్రోగేలాగ చేతూ ||స్వామి ||

3

నా మది స్వర్ణాలయం అది నీకు ఆరామం
నారసనపై నీ గాన రమ్య మాధుర్యం ||నామది ||

కలలోనా ఈ ఇలలోన ఈ కాల చక్రములో
నయనజ్యోతుల వెలుగులో దారిచూపవయా
నీవెనా ఇలవేల్పు స్వామీ నీవే నా ప్రాణం
హరి హరాత్మజా ఆత్మరూపా దీనజనపాలా ||నామది ||

తెరచినా కనుమూసినా నీరూపమే నిలిచే
యుగయుగాల గతులలో నీ నామమే పిలిచే
జన్మజన్మలకైన నిన్నూ మరువ నాతరమా
అఖిలాండేశ్వరా మహాస్రష్టా శరణ మయ్యప్పా| ||నామది ||

4

అంతా దుఃఖము అంతము చేయ గదయ్యా శబరీవాసా
అంతా దోషము హరియించు నీ చేతుల అనుగ్రహించు
దేవా! నన్ను అనుగ్రహించు ||అంతా ||

రోజూ నిన్ను తలవకనే నీ నామం మదిలో పలకకనే
మాయామయమీ జీవితంలో మదమాత్సర్యాల మరకలతో
నిలకడలేక అలిసిపోయేము క్షణికము సుఖమని తెలియదులే
స్వామి శరణం అయ్యప్పా
శరణం శరణం అయ్యప్పా ||అంతా ||

కరచరణాదులు పడిపోయే మనసున భావన చెడిపోయే
అఖిలాండేశ్వర నీవే దిక్కని నా బ్రతుకునకు తెలిసినది
స్వామి శరణం అయ్యప్పా.
శరణం శరణం అయ్యప్పా ||అంతా ||

5

తొలి యాత్రికుడా శరణాగతుడా ముడుపు మూట తలనుబెట్టి
కొండ కొండలు దాటి దాటి పదునెనిమిది మెట్లెక్కుట
ఎపుడు ఎప్పుడయా మండలజ్యోతికా మకరజ్యోతికా
స్వామి తిందరతోం అయ్యప్ప తిందరతోం || తొలి||

స్వచ్ఛంగా స్నానమాడి అయ్యప్పను తలుచుకొని
శరణం శరణం అంటూ వేడు కొంటివా
కొబ్బరాకుల పందిరివేసి ముడుపుమూట చేర్చి కట్టి
శబరీగిరి పోవుటకు సిద్ధమైతివా || తొలి||

ఎరుమేలి పుణ్యస్థలము ముట్టుకోవలె
విభూతి రాసి పేటతుల్లి పాట పాడుమా
చిన్ని చిన్ని గుడిసెలలో భజన చేయాలి
పిదప అడవులన్ని దాటి దాటి పంపా చేరాలి || తొలి||

గణపతికి కొబ్బరి కాయ కొట్టి చూపాలి
పిదప ముడుపు మూట తలను బెట్టి కొండ ఎక్కాలి
పదునెనిమిది మెట్లెక్కి అయ్యను చూడాలి
పిదప అభిషేకం అంతా కళ్లారా చూడాలి || తొలి||

6

కార్తికమాసములో నీ వ్రతమును పూనుకుని
మాల ధరించిన నిష్ఠాగరిష్ఠులు
గుమిగూడి ఉన్నారు స్వామి భక్తులు అయ్యేరు
స్వామియే అయ్యప్పా స్వామియే అయ్యప్పా
స్వామియే అయ్యప్పా శరణం శరణం అయ్యప్పా || కార్తిక ||

జాతి భేద మేమి లేదు ఉచ్చ నీచ మేమి లేదు
మాల వేసుకున్న వారికి మనసు లేకములే స్వామి
స్వామి నామగీతం ఒకటే మనసుల ముడివేసె || కార్తిక ||

యాత్రలోన పాటపాడి అడవిలోన కొండలెక్కి
కూటమిగ పద్దెనిమిది మెట్లనెక్కి
స్వామిని చూడంగానే కోర్కె సిద్ధించు
పాపం నాశమైపోయి పవిత్రులయ్యేము || కార్తిక ||

7

శబరి గిరి నాథా దేవా అభయం ఈవయ్యప్పా
అనాథుడనే నేను అలసితినే నేను
ఒకసారి కనిపించు జగదీశ || శబరి ||

నిత్యాంధకారమీ జీవిత వీధిలో నిద్రయె లేవి వేళలో
మకర జ్యోతుల కనక కాంతుల సన్నిధికి చేర్చు శబరీశ
దివ్య సన్నిధికి చేర్చు శబరీశ || శబరి ||

కర్మబంధాలు కళ్ళెం వేసె మరొక జన్మ ఏల
మిథ్యయె అంతా స్వప్నములే ఇది
సత్య స్వరూపం నీవేలే
నిత్య సత్య స్వరూపం నీవేలే || శబరి ||

8

శబరీ శైల నివాస! దేవా శరణా గత పరిపాలక!
తవ చరణం మమశరణం అభయ దాయక అయ్యప్ప
అయ్యప్ప శరణం శరణమో అయ్యప్ప
శబరిగిరీశ శరణం శరణం శరణమయ్యప్ప || శబరి ||

హరి చంద నాభిషేక కళేబరా హరి హర నందనా అయ్యప్ప
నీదర్శన సుఖ శాంతులు కోరి తపిస్తున్న భక్తుడ నేను
అయ్యప్ప శరణం శరణమో అయ్యప్ప
శబరిగిరీశ శరణం శరణం శరణమయ్యప్ప || శబరి ||

మణికంఠా మహిషి మర్దనా మకర సంక్రాంతి జ్యోతి ప్రియా
కలియుగ వరదా కల్మషహరణా దివ్యా భరణ ప్రశోభిత చరణా
అయ్యప్ప శరణం శరణమో అయ్యప్ప
శబరి గిరీశ శరణం శరణం శరణమయ్యప్ప || శబరి ||

9

మకర సంక్రాంతి జ్యోతిని చూడగ మనసుకు ఆరాటం
చల్లని గాలులు జిల్లని సోకగనడచి పోవాలి || మకర ||

హరితపర్ణ తపోవనం మా కథయ సంకేతం
అఖిల మానవ కళ్యాణానికి శరణు మీ నిలయం
హరి హరాత్మజ నీ నివాసం శబరిగిరి శిఖరం
సుకృతమయ్య నిన్ను చూడ పరమ ధన్యులము || మకర ||

జగతిలో నీ దర్శన భాగ్యం జనుల కానందం
కరుణాసాగరడోలల్లో ఊగును మా హృదయం
హరిహరాత్మజ నీవు లేక నిలువ లేనయ్యా
ఆలకించి నా మొరలు అదుకో గదే || మకర ||

10

అయ్యా దర్శనం స్వామి అయ్యా దర్శనం
బంగరు కొండపైన అయ్యా దర్శనం
రాయి రప్పల్లో అడవి ముళ్ల బాటల్లో
అలసి ఉల్లాసంగా నీకై మేము వచ్చినామయ్యా
స్వామి శరణం అయ్యప్ప
శరణం శరణం అయ్యప్ప || అయ్యా ||

దివ్యమైన నీ వ్రతంతో మాలవేసి
మొక్కుబడి మూటనెత్తి వస్తున్నామయ్యా
పంబలో స్నానం చేసి పాపాలు వదలి
సేవ చేస్తూ పాటలు పాడి వస్తున్నామయ్యా
ఎక్కుట కష్టము కొండ ఎక్కుట కష్టము
నీ చెయిచాచి కరిమల నీలిమల ఎక్కించాలయ్యా
స్వామి శరణం అయ్యప్ప
శరణం శరణం అయ్యప్ప || అయ్యా ||

నీ సోపానాలెక్కివచ్చి మొక్కేమయ్యప్పా
మొదటి మెట్టున కొబ్బరి కాయ కొట్టినామయ్యా
పద్దెనిమిది మెట్లు కంటికి అద్దుకొని
సన్నిధానంలో నిన్నే పిలిచేమయ్యప్పా
దోషం పోగొట్టి స్వామి మోక్షం ఈవయ్యా స్వామి
కన్నుల వెన్నెల జల్లులతో కానగరావయ్యా
స్వామి శరణం అయ్యప్పా
శరణం శరణం అయ్యప్పా ||అయ్యా||

ఈ క్రింది గీతాలు ఏసుదాసు గారు గానం చేసిన తరంగిణి **Vol-9** తెలుగు కేసట్టు లోనివి]

1

స్వామియే అయ్యప్పో అయ్యప్పో స్వామియే
స్వామి శరణం- అయ్యప్ప శరణం
అయ్యప్ప శరణం స్వామి శరణం
కల్లు ముల్లు కాలికి మెత్తయి స్వామియె కండ మోక్షం కిట్టు
స్వామియే-అయ్యప్పో-అయ్యప్పో-స్వామియే

కొట్టి వాయించెస్తాం-పంబ-కొట్టి వాయించెస్తాం
కదం తొక్కుతూ స్వామి పదం పాడుతూ
స్వామి శరణం అయ్యప్ప శరణం
స్వామి శరణం అయ్యప్ప శరణం
వచ్చామే అయ్యప్పా స్వామి అయ్యప్పా స్వామియే || కొట్టి ||

సమధర్మ శాస్త్రాలే చాటుతాం ధర్మమె దైవంగా పూజిస్తాం
స్వామియే శరణం అయ్యప్ప శరణం
భువిలో నీ సూక్తులు వల్లిస్తాం నీ కీర్తి చంద్రికలే చల్లగా
నీ చందన కుంకుమ తావులు రేగాలి దిగంతాలలో
తాళాలు వేయుచు నాట్యాలు చేయుచు
ముందుకు సాగుతాం ||కొట్టి||

తెమ్మెరలు నీ గంధం తెలుపగా అంతటా నీదయ వెదజల్లగా
స్వామియే శరణం అయ్యప్ప శరణం
గుండెలో హరిహర సుతు కూర్మియే తెచ్చేను తరిగిపోనిసిరులనే
ఆయురారోగ్యాలు నీదు ప్రసాదాలు నిత్యము వర్థిల్లనీ
కాంతివంతమైన జ్యోతిమయంబైన దర్శన మీవయ్యా ||కొట్టి||

2

స్వామియే శరణం అయ్యప్ప శరణం
స్వామియె శరణం అయ్యప్ప శరణం.
పంబా నదిలో స్నానమాడి వచ్చేమే కరుణాంబుధీ
అయ్యప్పా స్వామియే ||స్వామియే||

నేతిని కరిగి మింటినంటిన బంగారు కిరణాల్లో
పరవశించి శరణు వేడే దివ్య సమయములో
నీ భక్తులను దయచూడవా అయ్యప్పా స్వామియే ||స్వామియే||

శరణం శరణం ఒకేమాట ప్రతిధ్వనించేను
మనసు నదిలా కలిసిపోనీ కరుణాంబుధిలోన
జ్ఞాన నిధివై వెలసితివి అయ్యప్పా స్వామియే ||స్వామియే||

3

వైకుంఠమా యిది కైలాసమా యిది కలిసి వెలిశావా శబరిగిరి
జగన్మోహినివో జగదీశ్వరునివో అద్వైత మూర్తివి శబరి గిరీశా
హరిహర సుతునివి శబరీగిరీశా ||వైకుంఠ||

శిలయే ఫలమౌను చిత్తమె మెత్తనౌ అడుగిడగానే శబరిగిరీ
రక్తియె భక్తౌను కోపమె శాంతమౌ
హృదయమె నవనీతం శబరిగిరీ మాజీవాత్మల పరమాత్మ నీవే
ఆరవవేదం నీ చరితం ||వైకుంఠ||

భస్మకొలనులో భక్తితో మునిగి తత్త్వ జ్ఞానజ్యోతి దర్శించి
కర్పూరమై మేను కరగాలి సేవలో మా ఎద హారతి వెలిగించి
ఆకాశ మంటే నీ గోపుర కలశాలు చూడని కన్నులు మాకేల
||వైకుంఠ||

4

నీలాల నింగి తారలు పూలై-వెలుగులు విరిసె ఈవనిలో
పున్నమి జాబిలి నీ ముఖ బింబం-కన్నులవిందై కనరారె ||నీలాల ||

బుడి బుడి పదముల పుడమిని అలరించే శైశవ లీలలు ఎన్నెన్నో
కెంపుల మోవిపైన ముత్యాల నవ్వులై
ముద్దులు కురిసె మేటి బాలుడే-హరిసుతుడే ||నీలాల ||

పాపుల నొకపక్క పుణ్యుల నొకపక్క
తాకి తరింపజేసే ఉయ్యాలా
వేదాలె చేరులై గగనము దూలమై
భూమాత తొట్టెలో ఊగాలి అయ్యప్పలే ||నీలాల ||

5

రేయీ పవలూ వేదనలే ఈ భవ సాగర యాతనలే
మనిషికి ఏదయా నిలకడా నీపద సన్నిధి మనుగడ ||రేయీ||

ఆత్మానందము ఆదర్శ జీవనము దయ సేయగదే దైవరాయా
తనువు కడదాక యిడుములు పడనీక నను నడిపించే నాథుడవే
ఎంతదాక నిలిచే దేహం ఎప్పుడంతమౌనో దాహం
కాలు సేతులాడే లోగా కానగరావా ||రేయి||

ఎంతో పైనున్నావు ఎల్లరిని చూడాలని శిఖరం పైనుండి పిలిచేవా
భక్తుడెవడు రాగలడో పరీక్షిస్తున్నావా
పాప పంకిలంలోని మనుజాలను చేతులెత్తి మొక్కి మేము
చెంప లేసుకున్నాం-స్వామి
నిన్ను చూచు భాగ్యం-మాకు వుందోలేదో ||రేయి||

6

ఎవరైనా సరే నాకెదురవగానే నీవని భావించి పూజించేనే
ఎవరైనా సరే నీ కెదురైతే నేనని మన్నించవా అయ్యప్పా
అయ్యప్పా శ్రీ శివహరి బాల ||ఎవరైనా||

మాధవుడు మానవుడు మానవుడు మాధవుడు
ఈనీ ఉపదేశం శిరోధార్యం కుల మత భేదాలు లేనే లేవని
నీ సన్నిదిలో నిజమై పోయేయి
జాతులు వర్గాలు ధనికులు పేదలు
ఈ తార తమ్యాలు లేనే లేవులే
అయ్యా శరణం సర్వాంతర్యామి స్వాములూ ||ఎవరైనా||

సత్య వ్రత నిష్ఠనే నిత్యముగ పాటించి
శాంత గుణ శీలము సంపదగా
కారుణ్యా వర్తనం కర్తవ్యముగా తలిచి
సజ్జన సహవాసం సార్థకముగా
మా అంతరంగములో నిలిచే నిధులుగా
వరాలు దయచేసే ఓ జగదీశ్వరా
అయ్యా శరణం సర్వాంతర్యామి సాములు ||ఎవరైనా||

7

విరిసిన మందారం సింధూరం సంధ్యారాగములో శబరిగిరి
చల్లని తెల్లని చందన విభూతుల
వెన్నెల చిలికించే అయ్యప్ప స్వామి ||విరి||

పగలే వెన్నెలలు కురిపించావు
సూదుల రాళ్లబాట దూదుల శయ్యలే
కోరుకున్న కోర్కెలన్నీ అయ్యప్పే తీర్చునులే
గీతాలు పాడుతూ పోదామా శబరిగిరి ||విరి||

నమ్మిన భక్తులకు నాయకుడై కంటికి రెప్పవోలె కాపాడు
యిరుముడి తలపైన నీ గుడి తలలోన
ముందుకు నడిపించే మూర్తివే శబరీశ ||విరి||

8

అయ్యప్ప నీవే మా గురువాయూర్ కన్నయ్యా
ఆ మురళి నాదాలె నీ భక్తి గీతాలు

గోకులాన్ని రక్షించే గోవర్ధన నాధా !
భక్తులను పాలించే శబరిగిరిధారి అయ్యప్ప స్వామి
విప్రభోజ్యం విశ్వవంద్యం విష్ణుశంభో ప్రియం సుతం
క్షిప్ర ప్రసాద నిరతం శాస్తారం ప్రణమామ్యహం ||అయ్యప్ప||

యమునా తరంగాల రాగాలలో మునిగి
పంపా వీచిక పైన మది తేలగా
పశుపక్షులా గానం వినియాడగా
ఆరాధనే ఆరాధగా గోపాలుడే హరిసూనుడై
వేరువేరు రూపాలే తారుమారు నామాలే
యిరువురు ఒక్కరే విష్ణుసుతుడే-కృష్ణమూరితే ||అయ్యప్ప||

మధురాపురి మాధవ మధుసూదనా!
ద్వారకాపురి గిరిధారి ఉడిపి కృష్ణా!
గురువాయూర్ శుభచరిత గోపిలోలా
సమధర్మ నిలయంబు నీ ఆలయం
సకలంబు సమకూరె నీమందిరం
బహువిధ నీ రూపం భక్తులకపురూపం
ఎన్నెన్ని లీలలో గురువాయురప్పా అయ్యప్పా ||అయ్యప్ప||

9

శరణం శరణం అయ్యప్పా స్వామి శరణం అయ్యప్పా
శరణం శరణం అయ్యప్పా స్వామి శరణం అయ్యప్పా

ఏనుగుపై అంబారి ఎంతో వైభోగం
అయ్యప్పా ఊరేగింపు అందమె ఆనందం

మాపారిజాతమయ్యా అయ్యప్పా
మమ్ము ఎపుడూ మరువకు మయ్యప్పా ||ఏనుగుపై||

ఎరుమేలి పేటతుల్లి కాలి గజ్జె కట్టి ఆడి
అలుదా నదిలోన మునిగేము సంతోషంగా
ఉడుంబారై కొండదాటి లోయలో పయనించి
కరిమల మీదనెక్కి పంబానది చూశాము ||ఏనుగుపై||

కన్నెమూల గణపతిని భజించి
నీలిమల కాంచేం అప్పాచ్చీ ఇప్పాచ్చీ నడిచి వచ్చాం
శబరీ పీఠం చూస్తే శరీరం మరచిపోయి
సన్నిధిని నిలబడితే స్వాంతం నీ ఆధీనం ||ఏనుగుపై||

10

స్వామియే శరణం అయ్యప్పా
హరిహర సుత ఆనందచిత్త అయ్యన్ అయ్యప్ప స్వామియే
శరణం అయ్యప్పా స్వామియే అయ్యప్పో-అయ్యప్పో స్వామియే
భగవానే భగవతియే భగవతియే భగవానే
దేవనే దేవియే దేవియే దేవనే
ఈశ్వరనే ఈశ్వరియే ఈశ్వరియే ఈశ్వరనే
స్వామియే అయ్యప్పో అయ్యప్పో స్వామియే

ఎలకోయిల పాడంగ నెమిలాటలాడంగ
పులిస్వారి చేస్తూ వచ్చే అయ్యప్పా
జయమస్తు దేవర!శుభమస్తు శ్రీకర!
నీ పాదదాసులమో అయ్యప్పా
స్వామియే అయ్యప్పో అయ్యప్పో స్వామియే ||ఎల ||

తాపాలు మాపేటి స్నానాలు చేసి-
చేసేము గణపతికి పాదాభివందనం
స్వామి శరణం అయ్యప్ప శరణం
శూలాయుధ షణ్ముఖ! పాలించే ఏలిక! వెండికొండ వేలుపు!
మా కొసగె గెలుపు! వెంకట గిరి పతి దీవెనలూ
సంకటములనే హరియించు
మేం కొలిచే దైవాలు నీవారయ్యా ||ఎల ||

సుక శారిక గీతాలే శరణాగతివేడగ విచ్చినలతలె పుష్పాలై జల్లగ
స్వామి శరణం అయ్యప్ప శరణం
ఆధార భూతుడవు ఈ జగమునకు
వేదాలసారమె నీ ప్రవచనము
కలియుగ దైవము నీవేనయ్య కనబడు దైవము నీవేనయ్యా
దీనోద్ధారకుడవు శబరినాథ ||ఎల ||

* * *

[ఈ క్రింది 8 గీతములు K.J. ఏసుదాసు గారు గానం చేసిన తరంగిణి వారి శరణతరంగిణి తెలుగు కేసట్టులోనివి. ఇది నవంబరు 1993 లో వెలువడింది].

1

వాణి లక్ష్మి గణనాథా బుద్ధి సిద్ధి గణనాథా
ఆది దైవరాయా.. ఆనతీయరావా ఆ నరసింహునిలా
అర్ధ మానవ సింధుర పతివే దేవతలకు అయినా -ఇల
మానవులకు అయినా మును ముందుగ నిను

తమి సేవించక ఏ పనిని చేయతరమా ఓ అయ్యప్పాగ్రజ
ఎట్టి ఆటంకం లేకుండ కొన సాగనిమ్ము మాదీక్ష ||వాణి||

2

ఉయ్యాల జంపాలలో బాలమణికంఠుడూగేను
కోయిల గీతములే జోల-సంధ్యా రాగములో
కైలాస వైకుంఠాలు తాకుతు-ఊగేను ఉయ్యాల
పాండ్య దేవేరి కంటి పాపవయ్యేవయ్యా
నవ్వితే నవరత్నాలు - దొరిలేను మా ముంగిట
ఉయ్యాల జంపాలలో-బాలమణికంఠుడూగేను
కోయిల గీతములే జోల-సంధ్యారాగములో
కన్నయ్యా బంగారు కొండా-
నను కన్నా పొన్నయ్యప్పలాలి ||పాండ్య ||

ఆకాశ తారలన్ని ఒళ్లంతాను కళ్లు చేసి
పులకించి చూసె నిన్ను భగవానుడని తెలిసి
ఆ జాబిల్లి వెన్నెల జల్లి నిన్నేమో నిద్రపుచ్చి
తన్మయత్వం పొందె నీవు భగవానుడని తెలిసి
ఆ పూంగావనం తెమ్మెర మెల్ల మెల్ల వీచిందిలే
ఆ పవనాలి చేతులుగా ఉయ్యాల ఊపెనులే ||పాండ్య ||

భక్తుల శరణు రవళి పావన పంబ అలల
తేలియాడి వస్తున్నాయి నీకు లాలి జోల పాడగా
కైలాసాన్నే తాకంగానే కన్న తండ్రి మురిసి పోయె
వైకుంఠాన్నే తాకంగానే కన్నతల్లి పులకించెలే

కన్నుమూసి కన్ను తెరచి మమ్ము ఆట పట్టిస్తున్నావా
అభిషేక పూజల్లోన అలసీ సొలసీ నావయ్య ||పాండ్య ||

3

ఉండే స్వామి మనకొకడే అయ్యప్ప
మనుజజన్మ నిచ్చినవాడు అయ్యప్ప
దీనజనుల బాంధవుడు అయ్యప్ప
ప్రాణప్రదమైన వాడు అయ్యప్ప

కార్తీకం రాగానే కలతలెల్లపోయె-భక్తి
భావాలు పల్లవించె మా మోడు జీవితంలో
మనసెంతో శాంతి కోరి నీ దీక్ష పట్టేమయ్యా అయ్యప్ప
నియమాల తోరణాలు చిత్తానికి కట్టేమయ్యా అయ్యప్ప
||కార్తీకం||

రవ్వాలా పందిట్లోకి రావయ్యా మా గజ్జెల పొన్నారివే అయ్యప్ప
ముత్యాల పల్లకి నెక్కి రావయ్యా
మా ముద్దుల మూటవయ్యా అయ్యప్ప ||కార్తీకం||

స్వాములకు స్వామివయ్యా గురుస్వామి అయ్యప్ప-ఇల
వేల్పువయిన నీవేలే శరణమయ్యప్ప
వెతలకుందు వారయినా వేడుకొన్న చాలయ్య
మొక్కి కొండ ఎక్కితె చాలు అభయమిచ్చేవులే.. నిన్ను
నమ్మినట్టి దాసులను వమ్ముచేయకూ... మా
మేలుకోరు దేవుడవై జాలిచూపవా..మా పారిజాతమా ||కార్తీకం||

శబరిమల సందీపా అయ్యప్పా
కాంతిమలా శాంతిదాత అయ్యప్పా
లీలా మహిషిని కూల్చిన అయ్యప్పా
మాలో మదమును చీల్చిన అయ్యప్పా ||కార్తీకం||

పాటలోన పల్లవిలా ఉన్నావయ్యప్పా
మాటలోన భావనలా ఉన్నావయ్యప్పా
జారే జ్యోతికాంతి చీకటైన బ్రతుకులలో
నీ వరుదైన భూతదయకు పెట్టింది పేరయ్యా
దారి చూపు మయ్యప్పా... ||కార్తీకం||

4

కలియుగజగన్నివాస-లీలా మనుష వేషా
దాసాను దాసుడనయ్యా-ఓ ధర్మశాస్తా
దేహ మాత్మను భ్రాంతి-పొద్రోల వేమయ్యా
ఎన్నడైనను గాని -నిన్ను మరచి మనగలనా... నీ వాడ

పంచ భూత పంజరంలో బంధితమై
దారిలేక ఉంది ఈనా జీవాత్మ
నిన్ను చేర ఉత్సుకతో పరమాత్మా
సన్నిధానం కోరుతోంది....
గుక్కతిప్పుకో లేకుండా శరణాలు
పాడుకుంటూ కొండా ఎక్కొస్తున్నా
అలమటించి పోతున్నా..... చెయిచాచి
నీదరికి కొని పోవా..... ||దేహ||

అష్టాదశ సోపానాలే నిచ్చెనగా
భువినుంచి దివికెక్కించే పటుసాధనలు
పద్దెంది గుణములను స్వాధీనం చేసుకుని
నిను కాంచి.... అహంభావము చివరకు నశియింప
పర బ్రహ్మ స్వరూపమే చూపించి
నీ వీక్షణం ఈ క్షణం ప్రసరించి
సత్యమై నిలిచేవే....
కామం క్రోధం లోభం మోహం మదం మాత్సర్యాలారు భువినీర్
నిప్పు గాలి నింగి పంచ భూతములు ఐదు తమోరజో గుణం సత్త్వం
విద్య అవిద్య ఇవియూ ఐదు ధర్మం సత్యం సోపానాలు పద్దెంది.
|| కలి ||

5

కన్నెస్వామీ నీకు ఎన్నడు ఎరుగని దివ్యాను భూతి కలిగెనే
ఏదో తెలియని భక్త్యావేశం మొదటి సారిగ కలిగెనే
మెళ్లో తులసీమాల చందనా కుంకుమాలు
విభూతి నొసటిపై మెరిసెలే ఆ శౌరి శైవ తేజం ఆవహించెను
అద్వైతం వచ్చెను అంతటా ||కన్నెస్వామి||

నీలోని ఆస్వామికి మొక్కి స్వామి స్వామి అన్నాము
నీదు పావన జీవనమూ-చూచి అందరు ముగ్ధుల మయ్యేము
మాటల్లో చేతల్లోను-స్వామి మానవతనే చూపించావు-నీలో
కోపాలు తాపాలెటకో -పోయె
అయ్యప్పకు నువ్వంటే ప్రీతి ప్రీతి ||కన్నెస్వామి||

నీలోని ఉంది నిగ్రహం -మరి రానేరాదయ్యా ఆగ్రహం-బ్రతుకు
తిరిగెను కొత్త మలుపు-ప్రతి
జీవిలో దైవాంశా చూశావో కన్నెస్వామి-నేటి
యువతకు క్రమ శిక్షణ-మేటి సుగుణాల పరిరక్షణా-మార్గం
అయ్యప్ప స్వామి దీక్షే రక్షా ||కన్నెస్వామి||

6

నీ దీక్ష తీసుకున్న నిముసము లోనే
నాలోన ఉప్పొంగెను నవచైతన్యం
నీ దివ్య స్వరూపమే కన్నులలోనా
నీ భవ్య శరణు ఘోష కంఠములోనా
నీ మంగళ ప్రతిమ-తులసిమాల-మెడలో వేయగా
నా గుండెలోన నీ జ్యోతి నిండి వెలిగెను

నా హృదయం ఒక తంబుర-నీ నామం నాదంలా
నా జీవన గానంలో-నను వదలకు నిను వీడను
నీ తలపులు నా తలలో-నిరంతరం సాగనీ
నా తలపై ఇరుముడివై-నీ చెంతకు నడవనీ
నాడులలో-నవనాడులలో నాడులలో జీవధార వైనావయ్యా
నా ఆత్మజ్యోతి వెలుగ నిమ్ము జ్యోతి స్వరూపా... ||నీ దీక్ష ||

వేద భాష్య శాస్త్రాల-పేరయినా తెలిశానా
ఆ గీత రహస్యాలు -అవగాహన మయ్యేనా
సాధారణ మానవుడను-సమకూరునె ఆ జ్ఞానం
భక్తి మార్గమొకటేగా-పాటించగ మాకు గతి

పదములనే- కొలిచి-పదములుగా
పదములలో భక్తి నింపి పాడెదనయ్యా
ప్రాణమున్న వరకు గానసేవ చేసెదనయ్యా ||నీ దీక్ష ||

7

జీవితం చిన్నది-ఏమి కానున్నదో
తుదిలేని బాధలే-వీడిపోని స్వార్ధచింత
నీడలాగ పాపం-పీడలాగ తాపం
త్వమేవా శరణం-స్వామి అయ్యప్పా ||జీవితం ||

మది మాలిన్యం పోనేపోదు ఆత్మ ఎంత ఘోషిస్తున్నా
పేరు తెచ్చి పెంచేవు నాలో అహంభావమే
దేహలత కోశం నుంచి-జీవనాడి పూవుత్రెంచి
రాల నిచ్చు టెన్నడో-నీ పాద పీఠిపై
ఎపుడో మిగిలిన పుణ్యం నన్నే కావగ వచ్చి
సజ్జన సాంగత్యంలో-నా కొక దోవను చూపి
బ్రతుకున మార్పును తెచ్చి-కన్నులు తెరిపించేవు కదా ||జీవితం ||

పంబానది శరణ తరంగిణి సోపానాలే తరుణోపాయం
శబరియాత్ర జీవయాత్ర తరచి చూడంగా
అయ్యా స్వామి దీక్షలోనే అంతరంగ శాంతి ఉంది
ఆరోహణ మవరోహణం నిత్య సత్యమే
నీలి వస్త్రాలు కాల ప్రవాహ తుల్యమే
తలపై ఇరుముడి దేహం ఆత్మల ప్రతిరూపే
సన్నుతి చేస్తూ వచ్చా-సన్నిధి చేరగ నీయవయా ||జీవితం ||

8

ఏడకెల్తావ్ ఏడకెల్తావ్ మణికంఠా... మేం
ఆడకొస్తాం ఆడకొస్తాం వెంటనంటి... అడుగు జాడల్లో

కైలాసా నాథునికై కైమోడ్చి కూర్మితో
వైకుంఠ వాసునికై వందారు పేర్మితో
ఆంజనేయ స్వాములకు ఆకుపూజ చేస్తున్నా
భద్రాద్రి రామయ్యకు కల్యాణం చేస్తున్నా..... ||ఆడకొస్తాం||

తిరుపతి ఏడుకొండలు గోవిందా అని ఎక్కుతున్నా
శ్రీశైలం మల్లన్నకు మల్లెల పూజ చేస్తున్నా
అన్నవరసత్యదేవు వ్రతము చేయబోతున్నా
ఆసేతహిమాచలము తీర్థయాత్ర చేస్తున్నా... ||ఆడకొస్తాం||

అరసవిల్లి సూర్య నమస్కారాలే చేస్తున్నా
సింహాద్రి అప్పన్నకు చందనాలు పూస్తున్నా
ద్రాక్షారామభీమేశ్వర దర్శనానికి పోతున్నా.....
ఆసేతు హిమాచలము తీర్థయాత్ర చేస్తున్నా.. ||ఆడ||

బెజవాడ కనకదుర్గకు కుంకుమార్చన చేస్తున్నా
పానకాల నృసింహునకు పానకాలు పోస్తున్నా
మంత్రాలయ రాఘవులకు అడుగు దండాలెడుతున్నా
ఆ సేత హిమాచలము తీర్థయాత్ర చేస్తున్న.... ||ఆడ||

కలకత్తా కాళిమాతను కాళ్లు మొక్క పోతున్నా
పూరీ జగన్నాథుని రథము పట్టి లాగుతున్నా

కాళహస్తీశ్వరునకు అభిషేకం చేస్తున్నా
ఆసేతు హిమాచలము తీర్థయాత్ర చేస్తున్నా.. ||ఆడ||

పళని కుమార స్వామికి పాలకావడి మోస్తున్నా
కంచిలో కామాక్షమ్మను కనులారా చూస్తున్నా
మధుర మీనాక్షమ్మ ముక్కుపుడక చూస్తున్నా
తలపై ఇరుముడితో అయ్యప్పస్వామికి మొక్కుతున్నా ||ఆడ||

* * *

(అయ్యా అయ్యా అయ్యప్పా అనే పేరుతో ఉన్న ఈ పది పాటలు శ్రీ శ్రీనివాసా విడియో (మద్రాసు) వారి విడుదల. గానం నాగూర్ బాబు (మనూ)

1

అయ్యా అయ్యా అయ్యప్పా స్వామీ శరణం అయ్యప్పా
శబరి నిలయా అయ్యప్పా
హరిహర తనయా అయ్యప్పా ||అయ్యా||

దీక్షవహించి మాలధరించి నియమం నిష్ఠాపాటించి
జాతీ కులమూ గొప్పాబీదా తరతమ భావం నశింయింప
సాగి పోవుటె మా ధ్యేయం నీ సన్నిధియే మాగమ్యం ||అయ్యా||

రాలబాటలే పూల తోటలై అడుగులు మెత్తగ నడవంగ

మంచుగాలులే వేణురవములై వీనుల విందూ చేయంగ
సాగిపోవుటే మాధ్యేయం నీ దర్శనమె మా భాగ్యం ||అయ్యా ||

క్రూరమృగాలే రక్షక భటులై కంటికి రెప్పగ కాపాడ
ఎండా వానా తోడునీడలై చెట్టు పుట్టా చుట్టాలై
నీ దయ మము నడిపిస్తోంది
మాశ్రమనే మరిపిస్తోంది ||అయ్యా ||

మా జీవితమే ఇరుముడికట్టి నీ గీతాలే ఊపిరిగా
భక్తి భావనలె చిత్తవృత్తులై జీవిత రథమును నడిపిస్తూ
నిన్ను చేరుటే మాలక్ష్యం నీ సన్నిధియే మా తీర్థం ||అయ్యా ||

2

శబరిగిరి అయ్యప్పా శంకరుడే మీయప్పా
విశ్వమోహనిదేవి విష్ణువే నీ తల్లి || శబరి ||

స్వాములకే స్వామి వైన స్వామీ అయ్యప్ప
గురువులకే గురువైన గురువాయూరప్పా || శబరి ||

మధురాపురిమాధవునే మరిపిస్తావయ్యా
ఉడిపి శ్రీకృష్ణునిలా ఉన్నావు కదయ్యా || శబరి ||

కొండలలో నెలకొన్న పంపానది రాయా
కొండలకే కొండయైన శబరీగిరి వాసా || శబరి ||

భద్రాచల రామయ్యా బంధువు నీకయ్యా
పళనీ మురుగన్నీకు వరుసకు అన్నయ్యా || శబరి ||

3

చెడ్డపనులు చేసి చేసి చెంపలేసు కొందుము
చెంపలేసు కొన్న పిదప చెడ్డపనులు చేతుము
చపలమైన మనసునుండి చేదుకొమ్ము చిన్నయా
భక్త సులభ భవవిదూర శబరిగిరి శుభాలయా || చెడ్డ ||

సౌఖ్యములలో సోలిసోలి సర్వమును మరతుము
కష్టములలో కుమిలికుమిలి కావుకావు మందుము
దిక్కుమొక్కులేని మాకు దీనజనసంరక్షకా
స్వామిశరణం అయ్యపశరణం శరణమయ్య దేవరో || చెడ్డ ||

వింత వింతగ నిన్నుగూర్చి వేడ్కతో భజింతుము
అంతరంగమందు నిన్ను సుంతయైన తలవము
నీ రూపము నామదిలో నిలుచునటుల చేయుమా
సాధు హృదయానందధామ శరణు ఓ దయామయా || చెడ్డ ||

శబరిగిరిని కలవటంచు శ్రద్ధతో వచ్చామయా
అణువు అణువు నందునిన్ను అరయలేని అజ్ఞాలం
తమసును తొలగించి తత్త్వ
జ్యోతి చూపి బ్రోవుమా
భక్తవరద భవవిదూర భావభవ శుభాకరా! || చెడ్డ ||

4

బాదరబందీ లేని బ్రతుకు కావాలన్నా
మాయామర్మంలేని మనసు ఉండాలన్నా
నీవే తప్ప అయ్యప్పా ఎవరున్నారీ లోకంలో ||బాదర ||

దారి తెన్నూ లేని కారుచీకట్లోనా వెలుగు చూపించే ఓ దీపికా
పూచీ పేచీ లేని జీవన మార్గం
చూపించేవు మాకు నీవేలే ||బాదర ||

చీకూ చింతా లేని జీవిత నౌకను నడిపించే ఓ నావికా
దిక్కూమొక్కూ లేని దీన జనానికి అండా దండా నీవేలే
||బాదర ||

ఆశాపాశంతోటి ఆరాట పడుతుంటె బంధాలు తెంచేది నీ వేలె
భక్తి భావం లేని పాషండులకు పశ్చాత్తాపమె పరిహారం||బాదర ||

తప్పులుచేసి తపించువారికి తారక మంత్రం నీనామం
వ్యసనబానిసలు విముక్తిపొంద నీ దీక్షే సుమ విజమార్గం
||బాదర ||

పాపభీతి లేని పామరజాతికి పావనమంత్రం నీ నామం
కన్నూమిన్నూకానని కామాంధులకు నీదీక్షే కద ఋజూమార్గం
||బాదర ||

5

నీమీదా మాకున్న భక్తిరవ్వంత
మామీద నీకున్న రక్తి కొండంత
అయ్యప్ప స్వామీ అంత ర్యామీ ||నీమీద ||

నీకూ మా చేసేటి సేవ ఇంతింత
మాకు నీ ఒసగేటి అభయ మెంతెంతో
నీ పైన మా బుద్ధి ఒక నీటి బొట్టు
మాపైన నీ శ్రద్ధ సాగరంబట్టు ||నీమీద ||

నీ పైని మా చూపు నిలిచేది నిమిషం
మాపైన నీ దృష్టి మసలేదనంతం
నీవన్న మాకున్న ఆసక్తి చుక్క
మేమన్నానీకున్న ఆశక్తిక లెక్క ||నీ మీదా ||

నీ పాద పీఠిపై మాచిన్నిపుష్పం
మా శిరసుపై నీ పాదార విందం
నీ మీద మాకున్న నిష్ఠయే పాటి
మామీద నీకున్న దయకేది పాటి ||నీ మీదా ||

6

శరణంటూ మ్రోగేయి శత కోటి కంఠాలు
నీ దివ్యనాదాలు నింగినే తాకంగా
స్వామియే శరణం అయ్యప్ప శరణం ||శరణంటూ||

భక్తి సాగర మందు భజన తరంగాలు
నీ సర్వనామాలు ముక్తి తీరాలు ||శరణంటూ||

మాకనుల కాంతివో మామనసు శాంతివో
మాభాగ్యదేవతవో మా ప్రాణ నాథుడవో
నీ యందు అనురక్తి సాధుజనులకు ముక్తి
నీ యందు స్థిర భక్తి దీనజన సంపత్తి ||శరణంటూ||

అంతా నీవే అయ్యప్పా ఆ భావనయే మాగొప్ప
నీ నామ నాదము ఓ సామ వేదము
నీ మంత్ర జపము నిజమైన తపము ||అంతా||

ఇహపర సాధన ఇరుముడి ధారణ
అనుగ్రహ పథము మాప్రాణ ప్రదము
నింగి నేలా గంగాగాలీ కాంతీ నీవే అంతా నేవే ||అంతా ||

మాలా కంధర నీలాంబరధర భక్తుల సోదర భావ వసుంధర
జీవుని వేదన అనుభవించితిమి ఆత్మవిచారము తరచి సలిపితివి
||అంతా ||

8

బంగారు కొండపై రంగైనరూపము
జ్యోతి స్వరూపము మాకపురూపము
ఈకన్నులే చాలవు నిన్ను చూడ
మాటలే రావు నిన్ను కొనియాడ || బంగారు||

చందన ఛాయలో చిందిన రాగాలు
విభూతి రేఖలలో విరజల్లు భోగాలు
చిరునవ్వులొలికించునీమోము
మరియెంత చూసినా మరలి రాలేము || బంగారు||

మకర సంక్రాంతిలో జ్యోతిని తిలకించి
ఒడలు పులకించి కనులు ముకుళించి
మనసే కరిగింది మంచువోలె
తనువే విరిసింది తలిరువోలె || బంగారు||

గాలిలో నీలిల లీనమై సాకగా
దారిలో నీదయ దాదిగా సాకగా

పాపాలు పోయేయి పటాపంచలై
దోషాలు తొలిగేయి తునాతునకలై || బంగారు||

నీ భక్తి పాటలే బాటలై నడిపిస్తే
నీ పాద దాసులే చేయూతనిస్తుంటే
కులమత భేదాలు కూలిపోవా
తర తమ తేడాలు తరలి పోవా || బంగారు||

నీలాల వలువలు నీ కొండ కప్పగా
ఇరుముడి మూటలే నీ కొండ నిండగా
ఈర్ష్యలు స్పర్థలు ఇగిరిపోవా
మదమాత్సర్యాలు మాసిపోవా ||బంగారు||

9

అయ్యప్ప దేవరా ఆలకించు నా మొరా
కరణాలావాలా కాపాడారావా
శరణం శరణం శరణం శరణం శరణం అయ్యప్పా
||అయ్యప్ప||

భవసాగర మీదా భారము నీమీదా
మోపిన వారము మోక్షము నీయవా ||అయ్యప్ప||

చీకటిలో మేము ప్రాకులాడుతున్నాము
వెలుగూ చూపవా వెలికి తీయవా ||అయ్యప్ప||

అనాథ రక్షకా అభీష్ట వరదా
అభయప్రదాతా ఆశ్రిత వత్సలా ||అయ్యప్ప||

జ్యోతి స్వరూపా పాపాలు బాపా
కానగ రావా కరుణాంతరంగా ||అయ్యప్ప||

10

కైలాస సన్నిభం వైకుంఠ సదృశం
మణి కంధరావాస మహనీయ శబరిగిరి ||కైలాస ||

పరమ పావనగంగ విరజానది సత్సంగ
ఏకమై ప్రవహించు పంపాప్రవాహము ||కైలాస ||

కఠిన శిలాకంటకం కారడవి సంకులం
గిరి శిఖరం చేరుటకు శరణ ఘోషయే శరణం ||కైలాస ||

కష్టజన భవనాశ కైవల్య సాధనం
భక్తజన మందార మందాకినీ సమం ||కైలాస ||

కౌస్తుభోజ్జ్వల కాంతి మణిహార దీప్తియే
చందనా లేపనమె సౌరభ విభూతియే ||కైలాస ||

* * *

భక్తిగీతాలు ||

లక్ష్మి గణపతి వాణీగణపతి దేవా
శుభ పంబాగణపతి ఢూండి గణపతి నీవే
కాణి పాకమున సిద్ధి గణపతీ
కన్నెమూలగణపతి దేవాదిదేవా ||లక్ష్మి||

అయ్యప్పాగ్రజ ఆదరింపుమా మా దీక్ష సాగనీ నిరతం సాగనీ
గిరివరసుతజాతా పురహర సంజాతా
నిన్నే తలచితి నిన్నే పిలిచితి నిన్నే కొలచితి నిన్నే పొగిడితి
నిన్నే కోరితి నిన్నే వేడితి వరదా శుభకర సుఖదా ||లక్ష్మి||

మొదలి వేలుపా ముదల నీయరా
పోనీ ఆగ్రహం రానీ అనుగ్రహం
నతజనహితవరదా సురగణనుతచరణా
విఘ్నాలన్నియు భగ్నం చేయర దుష్టుల చేష్టలు దూరం చేసి
లగ్నం పెట్టర శుభకార్యాలకు
భజరే గణనాథం భజ భజరే గణనాథం ||లక్ష్మి||

2

కన్నెసామి మునుపెన్నడు కానని చోద్యం
తన బ్రతుకును మార్చినట్టి ధార్మిక చింత
తన్ను తానే తెలుసుకున్న సద్భావన
పరమ పావన మయ్యెను భక్తి పుంగావన మాయెను ||కన్నె||

స్వామిపాదం శరణం అయ్యన్ పాదం
అయ్యన్ పాదం శరణం స్వామి పాదం ||కన్నె||

వేష భాషల రూపంలో ఎంత మారుపో
స్వామి అయ్యప్ప శరణం
మాటల్లో చేతల్లో ఎంత కూరిమి
స్వామి అయ్యప్ప శరణం
మనసులోన తనువులోన ఎంత స్వచ్ఛత
స్వామి అయ్యప్ప శరణం
మెలుకవలో నిదురలోన స్వామి రూపమే
స్వామి అయ్యప్ప శరణం
దేవుడంటె సజ్జన మానవుడే
సాయపడడమే జీవిత వేద సారము ||కన్నె||

ఎన్నో ఏళ్లు గమ్యం లేక గడిచి పోయేను
స్వామి అయ్యప్ప శరణం
జీవితానికర్థం ఏమో తెలియకుండెను
స్వామి అయ్యప్ప శరణం
పుణ్యవశాత్తూ గురుస్వామిని చూడగల్గేను
స్వామి అయ్యప్ప శరణం
మాలవేసి కన్నె స్వామిగ మలచి నారులే
స్వామి అయ్యప్ప శరణం
స్వార్థరహిత సత్పరమార్థసహిత
మార్గ పయనమే సకల నీతి సారము ||కన్నె||

3

అన్నీ నీవని మది తలచి శరణాగతి వని నిను కొలిచి
ఉన్న నావైపున పడున నీచూపు ఎన్నడైన స్వామీ
నీ పదసన్నిధి దొరికిన పెన్నిధి విడువగలేను
నినుచేరు దాక నా నడక సాగు బలమిమ్మా అయ్యా స్వామీ
||అన్నీ||

చూసినా ఏది చేసినా పలికినా ఆలకించినా
ఎవరెదురైనా ఎవరు కదిసినా నిద్దురలో నైనా
వీచు గాలిలా వ్యాపించీ తోచు వెలుగులా ప్రసరించి
కలవు నీవు స్వామి అణువణువునందు
అనుచు మనసు తలచుటదియు
నీ మహిమెంతో వింత కాదా ||అన్నీ||

గీతమై బ్రతుకు సాగగా నాదమే నీదు నామమై
పూతావుల వలె నెల వెన్నెల వలె మనసును వీడదులే
నన్ను స్వామి అని పిలిచారు నన్ను నిన్నుగా తలిచారు
కలవు నీవు నాలో అని తెలుసుకోక
అలమటించు నాకు ఆత్మజ్యోతిగ దర్శన భాగ్యం టీవా ||అన్నీ||

4

స్వామియె శరణం అయ్యప్పా శరణం
స్వామియె శరణం అయ్యప్పా శరణం
శ్రీ ధర్మ శాస్త్రాయె శరణం కడు జాలిగా నిను వేడెదా
మా కెల్ల నీవే కద శరణాగతీ

శరణం స్వామి శరణం స్వామి
శరణం స్వామి శరణం స్వామి ||స్వామియే||

ధ్యాన లగ్నమైన మనసు స్వామి సేవలో
మునిగి తేలుతోంది పారవశ్య స్థాయిలో
స్వామి నీవు పుణ్య దర్శన భాగ్యమిచ్చినా
ఆనంద భాష్పములలో నిన్ను కాననైతినే
శరణం స్వామి, శరణం స్వామి,
శరణం స్వామి, శరణం స్వామి ||స్వామియే||

ఉచ్చ నీచమేమి లేదు భక్త జనులలో
సచ్చిదానంద స్వరూప నామ జపములో
స్వామి సన్నిధి శరణు ఘోష మిన్ను ముట్టగా
కర్పూరారతై కరిగెపోయే మామనస్సులే
శరణం స్వామి శరణం స్వామి
శరణం స్వామి శరణం స్వామి ||స్వామియే||

5

ఎన్నాళ్ళ కెన్నాళ్ల కోర్కె ఫలియించె
కన్నీళ్ళతో నిన్ను అభిషేక మొనరింప
అల శబరి శిఖరాన అలరారు ఓ దేవ
కరుణామృతము చిలికి నావు
మా హృదయ పద్మములు వికసింపజేసేటి
జ్ఞానభాస్కరుడవే శబరిగిరినాథా ||ఎన్నాళ్ళ||

అంతమే లేదునీ అంతరంగములోని వాత్సల్య వారాశివపుడు
అష్ట కష్టాలతో కొట్టుకొని పోతుంటె. దరి చెర్చు నావికుడ నీవె
పరమ పావనగంగ పంపాదరీ వాస
చిన్మయా నంద స్వరూపా
మా హృదయ పద్మములు వికసింప చేసేటి
జ్ఞానభాస్కరుడవే శబరిగిరినాథా ||ఎన్నాళ్ళ||

ఏ పూర్వ జన్మలో ఏకాస్త పుణ్యమో మిగలగా మనుజాలై పుట్టి
కడు దీక్షతో నిన్ను మనసారా పూజించి
నీ పుణ్య క్షేత్రమును మెట్టి
అష్టాదశ సోపాన మధిరోహణము చేసి
కంటిమో జ్యోతి స్వరూపా
మా హృదయ పద్మములు వికసింప జేసేటి
జ్ఞానభాస్కరుడవే శబరిగిరినాథా ||ఎన్నాళ్ల||

6

శరణం శరణం శరణం మమ స్వామి చరణం శరణం
వేద వేద్యుడా భూతనాథుడా శంభు తేజమా స్వామీ
పావనంబైనది పంబాఉదకం సిద్ధౌషధం ||శరణం||

పంబ ఒడ్డున ఉదయించి పందళరాణి ఒడిచేరి
పుడమి జనులకై పట్టబంధమున
శబరి శిఖరమున వెలసి ఇహపరసాధన యిరుముడి తలనిడి
పదునెనిమిది మెట్లెక్కిన వారికి జననం సాఫల్యం ||శరణం||

జ్యోతి దర్శనం బహుపుణ్యాం పాపహరం సంతాపహరం
దీన జనులను ఉద్ధరింపగ కాంతి శిఖరమున వెలిగి
ఇహపరసాధన యిరుముడి తలనిడి
పదునెనిమిది మెట్లెక్కిన వారికి జననం సాఫల్యం ||శరణం||

7

తాపత్రయములు పక్కకు నెట్టి
హరిహర తనయుని దీక్షను పట్టి
ఆ దేవదేవుని ఆరాధనములో ఇహలోకమే మరచి
తనువు మనసు ఏకము చేసి ||తాప ||

ఎటుపోయేను ఈ జనవాహిని అంతా అలజడి అస్థిరమే
స్వామియె జ్యోతి తోవను చూప
తరుణోపాయం స్వామియె శరణం ||తాప ||

అంతే లేనిది ఆశాపాశం కడకు మెడకది పురితాడే
తెంచాలంటే ఆశే భక్తిగ
మార్చే యంత్రం ఆ స్వామి శరణం ||తాప ||

8

ధింతకతోం ధిమితకతోం స్వాములారా
ఎరుమేలిలో పేటతుళ్లి ఆడిపాడగ
శరణములే చెబుతూ పలుస్మరణములే చేస్తూ
వేడుకొంటూ ఈ యాత్రలోన
స్వామిపేరే మాటలో స్వామి రూపే మనసులో
అయ్య నేస్తం వావర్ని చూడా
ధిం తక తోం ధింతోం ధింతోం ||ధింతకతోం||

విందై కను విందై ఆ పూరేగింపులో
ఎందా రెందరో స్వాములు మెరిసేపోయేరు
తలపైనా మెడలోనా తళతళ్ళాడేటి
చెమ్కి కిరీటంతో తులసిమణి మాలా ||ధింతకతోం||

అంతా తను వంతానూ బుక్కా గులాబూ
భక్తి విరజిమ్మినట్లు రంగుల్లో రేగి
మేళ తాళంబులతో మేదిని మార్మోగ
సాగే స్వాముల బృందం వావరు దర్శింప
స్వామి పేరే మాటలో స్వామి రూపే మనసులో
అయ్య నేస్తం వావర్ ని చూడా
ధింతకతోం ధింతోం ధింతో ||ధింతకతోం||

[ఈ 8 గీతములు ఏసుదాసు గారు గానంతో రికార్డు చేయవలసి వుంది]

1

ఈ జనన మరణ సంసార జలధిలో
నావై నీవై రావయ్యా ఓ అయ్యా స్వామి రావయ్యా
గల గల పారే పంబానదిలో తోడై నీడై రావయ్యా
హైలెస్సా హైహైలో హైలో హైలెస్సా
హైలెస్సా హైహైలో హైలో హైలెస్సా

విన్నాం కానీ కన్నామా ఆ వైకుంఠం ఆ కైలాసం
రెండూ కన్నుల పండువుగా నీ శబరిగిరి ఇటు వెలిసింది
నీ చరణాలే శరణం శరణం నీ గీతాలే స్మరణం స్మరణం
రావాలన్నా రాగలమా-మరి- నీ దయ లేకుంటే

మేం-రావాలన్నా రాగలమా
మరి నీ దయ లేకుంటే ||ఈ జనన||

బతుకున చితికిన పేదలకు పలు బాధలు సోకిన దీనులకు
మతమేలా ఆ వెతలేలా ఏ కులమేలా వ్యాకులమేలా
ఇరుముడి తలనిడు భక్తవరులలో ఉప్పొంగెనులే భక్త్యావేశం
ఉరకలు వేసిరి నీదరికి తమ సర్వం అర్పణగా
వారురకలు వేసిరి నీదరికి తమ సర్వం అర్పణగా ||ఈ జనన||

2

స్వామియప్పా అయ్యప్పా శరణమప్పా అయ్యప్పా
ఇదే మొదటి అనుభూతి ఎంతో వింత కన్నెసామి
మనసు మాట చేతలతో దీక్షబూనటం
గురుస్వామే నిను నడిపించే గురువు కావటం
మాలా కంఠాభరణం వేషం నీలాంబరం
పూటా శీతల స్నానం భూతలశయనం ||ఇదే||

ఇరు సంధ్యా సమయములో శరణుఘోష మంత్రం
బూది చందన కుంకుమ తిలకం నీనొసటి కలంకారం
స్వామి నిత్యబ్రహ్మచారి నీవలనే కాదా
ఆఘనతను నిలబెట్టిన కన్నెసామి నీవే ||ఇదే||

గురుస్వామి యాత్రకైన కన్నెసామే రక్షా
ఈ భారతీయ ప్రగతికిదే సాటిలేని దీక్షా
క్రమ శిక్షణ ఏకాగ్రత కల్పించే శిక్ష
అఖిల మానవులకు రక్ష అయ్యప్పా దీక్ష ||ఇదే||

3

ఆత్మజ్యోతియై జ్వలించే కాంతిమల జ్యోతి
హరిహరనాథతత్త్వరూపభాసురమైనది పరంజ్యోతి
అతిదీన హీన మానవ జాతికి నూతన చైతన్యం
అజ్ఞాన తిమిర కూపాన మగ్గు అవి వేకులైన వారికి
ఇరుముడి తలనిడి సన్నిధికి యాత్రను సాగించే సరికి
గత దుష్కృతికి ఇదె నిష్కృతియై పరివర్తన కారణమై
||ఆత్మ||

అయ్యప్పా నీ దీక్షే పాపహరం-భవతాప హరం
జాతి మత కుల భేదాలకును జాగా లేదయ్యా
ఇరుముడి మోసే ఈ తలలోనా
ఈర్ష్యా ద్వేషం మటుమాయం
నీ నామం తారక మంత్రం
అదినినదించే శరణము సూత్రం
మనసార కోరిన బ్రహ్మానందం ||ఆత్మ||

మామధ్యేనువు మసలుతున్నావు
కనిపించకనే వున్నావు
అణువణువుననూ కలవయ్యా
చరచర వెడలీ శబరీ గిరిపై చక్కగ నెలకొన్నావేమో
ఇది తెలుసుకొని నినుతలచుకొని
పడిలేస్తున్నాం కెరటాలవలె
కనులారగానిను కనిమురిసెదము ||ఆత్మ||

4

ఎన్నెన్ని ఆలయాలో విందై సదా పసందై
విరాజిల్లె కళా తపస్సులో
ఆహా! విరాజిల్లె కళాతపస్సులో
భక్తి భావరస రాజ్యం-విరాజిల్లె కళా తపస్సులో
శ్రీ శైల మల్లీశా సింహాద్రి నారసింహా
తిరుమల శ్రీనివాసా కాశీవిశ్వేశ్వరా ||ఎన్నెన్ని||

శివుడాడ ఉమచేరి ఆనంద తాండవ మొకశిల్పం
గిరిధారి గోపికల వస్త్రాపహరణ మొకశిల్పం
సీతారాముల పెండ్లి వైభవము
కనక దుర్గమ్మ కదనకుతూహలం
ఆంజనేయుని స్వామి భక్తియును
మంత్రాలయమున రాఘవ మహిమలు
శిల్పములై పుణ్యములై
ఇల మోక్షమిచ్చు తలవాకిళులై సిరులై ||ఎన్నెన్ని||

మీనాక్షి కల్యాణం మధురలో జరిగిన వైభోగం
కాళీయ మర్దనము పాల సముద్రపు మథనంబు
వేయి స్తంభముల రామప్పగుడి
అన్నవరములో సత్యన్నారాయణ
పానకాల రాయ మంగళగిరిలో
షిర్డీపురమూ భద్రాచలమూ
క్షేత్రములై పలు తీర్థములై
ఇలముక్తి నిచ్చు సోపానములై సిరులై ||ఎన్నెన్ని||

5

ఓం జ్యోతి స్వరూపాయనమః ఓం హరిహర పుత్రాయనమః
ఓం శబరి గిరిశాయనమః ఓం భూలోక నాయకాయనమః
ఎందెందు ఎంచిచూచినా అందుదు వయ్యప్పా
దీక్షతో స్వాములైనవారు-అందరూ ఇక అయ్యన్ అయ్యప్పన్లే
భూలోక నాయకా గురుస్వామీ ||ఎందెందు||

నీ తల్లి తలనొప్పి ప్రాణాంతకం
చిరుత-పులి పాలే జీవానికి సంజీవిని
అని తెలిసి చిననాడే దీక్షబూని
కారడవుల్లో ఇరుముడితో సంచరించి
కామం పెనుక్రోధం కడులోభం మదమాత్సర్యం
మోహం అవినీతి కలమహిషిని కడతేర్చితివి
భళా భళి భళి! పరాక్రమం భళి!
పులిమీదనె ఇల చేరిన స్వామీ మణికంఠా ||ఎందెందు||

కాల ప్రవాహంలా సాగేరులే
నీలాంబర ధారులైన నీభక్త సమూహం
పలువన్నెల ఇరుముళ్లా ఇంద్రా ధనుస్సే
మూవర్ణాలైక్యతను సూచించేకాదా
శిలలే సిరివిరులై పదగమనం గతి సుకుమారం
మననం నీస్మరణం తవ చరణం మాకారాధ్యం
హరి హరా పుత్రా! ఈ ధరాతలం పొంగే!
భక్తిరసం జాలు వారె మాహృదిలో స్వామి || ఎందెందు ||

6

దేవకి కొడుకైన చిన్నారి కన్నయ్యను లాలించి
ఉయ్యాల లూపిందిలే యశోదమ్మే పాలిచ్చి జో కొట్టలే
దేవి కౌసల్య కొడుకైన చిన్నారి రామయ్యను
ఉయ్యాల లూపిందిలే కైకమ్మే ముద్దార పెంచిందిలే
జగన్మోహిని కొడుకైన అయ్యప్పని
పాండ్యరాణి సాకింది తన బాబుగా
రాణి ఏనోము నోచిందొ ఈ భాగ్యమబ్బింది
ఆ పుణ్య ఫలమయ్యప్ప శబరీశునకే
జోలాలి పాడింది లే || దేవకి ||

కైలాస శిఖరాలు తాకిందిలే ఊయల తాకిందిలే
నీ జనకుడు పులకించెలే
వైకుంఠధామంబు తాకిందిలే ఊయల తాకిందిలే
నీ ప్రియ జననీ మురిసిందిలే
నీ కందోయి కమలాలు దోబూచులాడే
నీ లీలా వినోదాలే కనువిందాయె
ఆనంద భాష్పాలుగా... ||దేవకి ||

గణపయ్య ఊపే వక్ర తొండంబుతో
కళ్లు తిరిగేలా ఒక పక్కనా-అన్న
కొమరయ్య ఊపే పలు హస్తాలతో
ఒడలదరంగా ఆపక్కనా
నువు కేరింతలాడావు ఒక క్రీడగా
బ్రహ్మాండమూపావు ఉయ్యాలతో బాటు
ఆశ్చర్యం ఆ అన్నలకే || దేవకి ||

7

ఎందుకురా ఈ మానవ జన్మం ఎత్తిన ఫలమేమి
స్వామి అయ్యప్ప అని పిలువకనే బ్రతుకంతా వ్యర్థమయా
భక్తి భావనా లేశము లేక భూమికి భారమురా
స్వామియే శరణము చెబితేనే నీ జననము చరితార్థం
చేసిన తప్పే చేసి చేసి చెంపలేసుకున్నాం

పశ్చాత్తాపం పడినా కూడా పాపము చేస్తాము
మళ్లా పాపము చేస్తాము
ఇహమును వదలి భక్తుల బృందం పరమును చేరుటకు
నీ దీక్షా యాత్రలే నిచ్చెనలు స్వర్గానికి ఓ స్వామి
నిచ్చెన పద్దెనిమిది మెట్లు
తీసుకుపో మము తీసుకుపో
నాథుడవై నీ సన్నిధికి-సన్నిధికి
మనసు త్వరితగతి-ఉరక లేసినది నిన్ను చూచుటకు అయ్యా
తనువు భారమున తడబడుచున్నది
వయసుపై బడిన దయ్యా ||ఎందుకురా||

చపలత కలిగి నిలకడ లేని వక్రమానవులను
ఏ ఆత్మవిచారం లేనే లేక మనుగడ
సాగిస్తూ బతికిన ఆత్మవంచకులను
తీసుకుపో కొని తీసుకుపో యిరుముడితో
సన్మార్గమున నడిపించి -బ్రతుకులు సరిదిద్ది
మనిషి జీవితము క్షణభంగురము మరలిరానిది క్షణమయ్యా

నీ శరణ మననమే హృదయ లయలుగా
జీవనమంతా గడపాలి ||ఎందుకురా||

(ఈ పై ఏడు పాటలు ఏసుదాసు గారు రికార్డు చేయవలసి ఉంది.)

* * *

1

పారిజాతమాలా నాతలపుల పూమాల
అది నీ ఎద పై విరిసే నాభక్తి గీతమాల || పారి||

ముద్దాడు పందళరాజ, మురిపాలకుమారా
అందాలు చిందిన జితమనోభవాకారా
చెయిచాచి వచ్చిన ఈ దీన జనావళికి
వరాల వర్షాలు కురిపించేసరికి
తడిసెను మాఆత్మలే తన్మయ భావనలో
మామీద నీకున్న నిర్వ్యాజ ప్రేమలో
ఓలలాడి వినుతలచి కొనియాడి మైమరచి ||పారి||

ఏ జన్మలో పాపాలేమి చేసినామో
కన్నీరు మున్నీరై కాలప్రవాహములో
ఇలాగ తరుమబడి ఈ పంపాతటిలో
పునీతులైన మాకు పునర్జన్మ ఎలా
బంగారు గిరినాథా! భవబంధాలేలా
ఇక ఈ బ్రతుకంతా ఇలావుండిపోనీ
ఒక దివ్వయి నీ మ్రోల ఒక పువ్వయి నీమాలలో ||పారి||

2

కార్తీక మాసము వచ్చిందంటే కలతలుండవయ్యా
నియమాలు నిష్ఠలు పాటిస్తుంటే నిలకడ వచ్చేనయ్యా
శబరిస్వామివయ్యా నీవు అభయదాతవయ్యా
శరణం బంగారయ్య మాపై కరుణ చూపవయ్య ||కార్తీక||

నొసట పెడితే చందనము ఇసుక పడితే కుందనము
విబూది పూసిన శరీరం మేదిని నేలే కిరీటం
పంపానదిలో శరణం శరణం స్నానమాడి శరణం శరణం
పంపానదిలో స్నానమాడి పావనులమై వచ్చాము
స్వామి ఇరుముడి తలపైనిడి తరలివచ్చేమయ్య
పట్టిన దీక్షమాకే పట్టాభిషేకమయ్యా అయ్యప్పా పట్టాభిషేకమయ్యా
||కార్తీక||

సన్నిధానమున నిలబడి స్వామి శరణం విన్నవించి
హృదయములే పల్లవించి భక్త్యావేశం వెల్లుబికి
ఒళ్ళు పులకించి కళ్లు ముకుళించి కైవల్యం కాంచేమయ్య
ముక్తి సోపానాలు ముట్టినట్లుగ ధన్యత నొందేమయ్యా
ఇంతటి గొప్ప పెన్నిధి ఇపుడె సిద్ధించెను అయ్యప్పా
ఇపుడె సిద్ధించెను || కార్తీక||

3

ఓంకార ఓంనాదము - శబరీశ - నీ
సాకార సౌందర్యము - నిజతేజం
మాశరణుఘోష - మ్రోసే అంతరాళం
ఓ శబరి శాస్తా- నీవే శబ్దబ్రహ్మ- సిరి ||ఓంకార ||

నీ నయనాలు రవి చంద్ర ద్వయమై
ఈనేలా నింగి వెలిగించేవయ్యా
ఈ లోకం ఆలోకించి సన్మార్గంప్రేరేపించి
ఈ భువి నవతరించి మానవతప్రభోదించి
మాకొక నూతన తేజం ఇచ్చేమూర్తి ॥ ఓంకార॥

సంధ్యారాగం అరుణద్యుతి తిలకం
సిరివెన్నెలరేఖ శ్రీచందన లేపం
విభూతి విరాజిల్లే పాలభాగమే సంకేతం
వర్ణాలసమైక్యతా పాటించే భక్తవరులే
కారావారే ఈయిల ఆదర్శమూర్తులు ॥ ఓంకారా॥

4

అయ్యా స్వామి శరణమంటూ వేడుకో - అయ్యప్పా
ఇదేమంచి అలవాటుగా చేసుకొ - అయ్యప్పా
ఒక మాటూ - శరణం
మంచివేళా - శరణం
ఒక్కనాడు శ్రద్ధతో వచ్చి మాల వేయండి
దీక్షా నియమాలన్ని - పాటించు పాటించు స్వచ్ఛంగా
నాకు స్వామి తోడవతాడా - పక్కనే వుంటాడు నిజంనిజం
చల్లని చందనం పూసుకొచ్చాం
నల్లని దుస్తులు వేసుకొచ్చాం
స్వామీ! దయచేసి నన్ను చూడయ్యా ॥ అయ్య॥

మెడలో తులసిమణి - మాలను వేసుకో శ్రద్ధగా
శరణం ఇరుసంధ్యలలో - చెప్పాలి తప్పక భక్తితో
ఆటలూ పాటలు కూటమిగా
అయ్యనూ కీర్తించే గేయాలూ
అన్నిట భక్తిరసం జాలువారగా ॥ అయ్య॥

5

ఇది భయము గొలుపు అడవి పులి సింహకరుల నెలవు
అడుగేయ లేక కాళ్లు వణికెను

అయ్యప్ప పేరు చెప్పి పాడితే
సింహాలు తోక ముడిచి పోవులే
ఆస్వామియే తోడు- రానీడు ఏకిడు - అయ్యప్పా ॥అయ్యప్పా॥

శివుడాజ్ఞ లేని నాడు చీమైనా కుడుతుందా
దయచూచే స్వామి కంటె దైవంవుందా
దైవాన్ని నమ్మినవారికి భయమన్నది వుంటుందా
అయ్యప్ప సన్నిధి కోసం వెళ్ళేవేళ
మనమంతా ఆయన పిల్లలమే
మన అయ్య అయ్యప్ప స్వామే
మన ప్రాణం మణికంఠుడే ॥అయ్యప్ప॥

అయ్యప్పలు పక్కనఉంటే అడ్డంకులువుంటాయా
కష్టాలు నష్టాలన్ని అసలుంటాయా
గుండెల్లో గూడు కట్టి అయ్యప్పే కూర్చున్నాడు
కొండల్లో కోనల్లో వెదకేవేలా?

మెదలోనా వ్రేలాడే ఆ మాలలే చేస్తాయి ఎన్నెన్నో లీలలే
ఆలించి పాలించవా ||అయ్యప్ప||

6

కన్నెసామి కన్నెసామి నీకు ఎన్నడు లేని అనుభవం
ఈ నాడు నీకు కలిగెను - నీవు ఏ నాడుచేసిన పుణ్యమో
మనసు తనువూ మారిపోయి మనిషిలో ఒక మార్పువచ్చే
సకల సుఖములు విడిచి పెట్టి శబరిమలకూ పయనమూ ||కన్నె||

నీలాల వస్త్రధారణ లేవాయే చెప్పులు
కంఠాన మాలాధారణ చన్నీళ్ల స్నానము
సామీ నీలేతభక్తి హామీ గురుస్వామికే
అయ్యప్ప సేవలోనే గడిపేవు అనుదినం
మనసవాచా కర్మలోనా
కామక్రోధం ఈర్ష్య ద్వేషం లోభమదము చెందకుండా
పొందకుండా సాగిపోయే || కన్నె||

నీశయనం కటికనేల ఆహారం ఓపూటే
విభూది చందనతిలకం ఫాలానా చెదరదూ
నియమాలు నిష్ఠలన్నీ తూచా తప్పవుకదా
గురుస్వామి బోధనలపై గురిపెట్టు బుద్దినీ || కన్నె||

కన్నెసామి కన్నకలలూ దీక్షవల్లాతీరునంచు
రొప్పు కుంటూ రొజుకుంటూ శబరికొండను ఎక్కుతూ
ఉరకలేసే ఉత్సుకతో కఠిన శిలలపై కదులుతూ || కన్నె||

7

మహాదేవ సుతుడే - మహామాయ సుతుడే
మహిమల మహాదేవ సుతుడే
హరిహర మహాదేవ సుతుడే
హరియప్పా హరుడయ్యా అయ్యప్పా నీ పేరే
విన్నా కనుగొన్నా నీనామం నీరూపం ||మహా||

మహాశాస్త్రములు చదువగలేను మహాయోగములు బడయగలేను
భగవద్గీతలే అవగతమగునా శమదమధ్యానాలు సాధ్యములగునా
మానవజన్మాలు మలినాలయినాయి
ఇహసుఖములలోనా మునిగిపోయేయి
మణికంఠా! జనము తరించు ఉపాయసహాయమీవె ||మహా||

నీగీతామృత పానములోనే నిఖిలజగతికి సుఖశాంతులు కద
నీదీక్షేకద నిజభక్తులకు పావనజీవన భాగ్యోదయము
హరిహరసుత నీదునామాక్షరాలే
దురితములడగించు దివ్యౌషధాలు
కలియుగ జగంబు సుఖింప వరాలు బిరాన ఈవె ||మహా||

8

ఉండేది అయ్యప్పొకడే దేవుడూ
ఊరకే చెడిపోకు ఓ జీవుడా
ఏగతీ లేదనీ నిష్కృతీ ఏదనీ
నీ లోన నీవే కృంగిపోకూ || ఉండేది||

అయ్యప్ప దీక్షావ్రతాన్ని తీసుకో
సాముల్ని సర్వస్వంగా చేసుకో
తల్లిలా తండ్రిలా ఇంటిలో దీపమై
ఇంటిలో పాపవై చుట్టమై పక్కమై
నను చేర దీసే గురు స్వామివై
నాతనువులోనా చైతన్యమై
వెలిగించు జ్ఞానజ్యోతిని నాలో ॥ ఉండేది॥

పన్నీరు పాలూ నేయీ తేనెనై పూన్నాగ మందారాల పూలనై
పూజకై పూచితి సేవకై వేచితి
అర్చనా ద్రవ్యమై చేయుమా జీవనం
మాలోని స్వార్థం మటు మాయమై
మామధ్య భేదం కడుదూరమై
పోవాలి నీదు సేవలోన దేవా ॥ ఉండేది॥

9

ఏడనున్నవో స్వామి - నిన్నే వేడుకొనే వారికి
శాస్త్రమ్ములోనా - వేద భాష్యమ్ములోనా - సర్వ
మానవుల్లోనా - సన్నిధానమ్ములోనా ॥ఏడ॥

నీవే సకల చరాచర విశ్వం
అణువణువున నీప్రతిరూపం
ప్రతిగళమున నామనినాదం
శ్రుతి కలిపెను నీఅనురాగం ॥ఏడ॥

ఈ దేహం నీ చేతిశిల్పమే
ఈ దేహం ఈజీవం నీచేతిశిల్పమే
అయ్యప్పనామమే అంతాశుభమే
హరిహరమయమే మకరజ్యోతి ॥ఏడ॥

(ఈ పై 9 గీతాలు ఏసుదాసుగారు గానం చేయవలసి ఉంది)

***

1

చిరుబురు చిరుబురురైలూ శబరి యాత్రా స్పెషలూ
స్వామికి పులియే స్వారీ-మాకేమొ నీవె సవారీ
కిటికిలకు వ్రేలగగట్టెము-స్వామి మెడలో మాలలను
మా ఆశయసిద్ధి సాధనకై-చేరనిమ్ము మా గమ్యం ॥చిరు॥

నువు రణగొణ దరువులు వేస్తుంటె
మేం భజనలు చేస్తూ ఉంటాము
నువు పెద్దగ కూతలు కూస్తుంటె మేం చబుతాం శరణాలు
ఎవరెవ్వరెవ్వరే క్లాసయినా ఆ ప్రయాణీకులు నీకొకటే
అయ్యప్ప స్వాములు ఎవరైనా ఆ స్వామి కందరొకటే.
పైన బెర్తున ఇరుముళ్లూ- దేహం ఆత్మల లోగిళ్లు
స్వామి శరణం అయ్యప్పా-
స్వామి శరణం అయ్యప్పా ॥చిరు॥

అహ లక్షలక్షలా స్వాములను-నువు తీసుకు పోతావు పలుసార్లు
మరి జీవం ఉన్నమాకంటే-నీ కబ్బెను బహు పుణ్యం

ఒక పక్షో జంతువో వాహనము
ఆ దేవుని కయినా తప్పదులే
మరి మానవ మాత్రపు స్వాములము
నువు మాకు వాహనంలే
స్వామి స్వామి అనుబంధం-లోకమే ఒక కుటుంబము
అన్న సత్యం తెలిసింది-రైలు పయనం చేస్తుంటే ||చిరు||

2

కాకులు దూరని కారడవి-చీమలు దూరని చిట్టడవి
రాళ్లా ముళ్లా బాటల్లోనా-ఎండా వానా కొడుతూ పడుతూ
హోరు హోరు గాలులు వీస్తుంటే
ఎగుడూ దిగుడూ మార్గంలో-చిరతాపులులు సింహాలూ
ఏన్గులు ఎలుగులు సంచరించే-భీకర గర్జన ఘోషల్లోనా
శబరీ యాత్రా చేస్తూ పోవాలి ||కాకులు||

పై మెరిసే తారలు కోట్లాది కోట్లయ్యా
లేవయ్యా లేనేలేవు చీకట్లో పాట్లయ్యా
హోయ్ జిల్లనిపించే ఆ మంచు కొండల్లో
పాములే జరజర ప్రాకగ ఊగే వెదుళ్లూ
అయ్యప్పా స్వామీ మా అండా దండా
మాలోనే ఉన్నా ఆ భక్తే జీవం
అయ్యప్పా శరణం అంటూ-ఎలుగెత్తి పిలిచే వేళా
ఆ స్వామి తానే వచ్చి-చేయూతా ఇస్తాడంట ||కాకులు||

తళ తళ మెరిసే మెరుపులలో
పెళపెళ మబ్బుల గర్జనలో
బంగరు స్వామిని చూశాము
సుమధుర కంఠం విన్నాము
నాకనుపాపా నీవేలే
నా ఎద మ్రోగే నీ కొరకే
ఈ భక్తి రాజ్యం మనదేలే
మమ్మేలే ఏలిక అయ్యప్పే
వ్యామోహం తొలగే భయ భ్రాంతులు పోయె
పై ఇరుముడితోడ
ఆ అష్టాదశ మెట్లూ ఎక్కి సన్నిధానం చేరుకోనీ
అయ్యప్పా శరణం ...... ||కాకులు||

3

మోహినీ దేవి బాలా మోహనాకార తేజా
పరశించేటి వేళా పాండ్యదేవేరి ఒడిలో ||మోహినీ ||

ఆకాశాన వెలిగే నిండూ జాబిల్లయి
కిందికే వచ్చెనేమో ఇటు విందులే చేయబూనీ
లేత ప్రాయాన కళలు నేర్చినాడమ్మ తృటిలో
సకల శాస్త్రాలు సహజముగ అలవడుట
అచ్చెరువు గురువులకి
కళ్లకే మిరిమిట్లుగా మణిహారము వ్రేలాడగా
ముద్దుగా నిను పిలిచిరి మణికంఠుడా
ఆ రాజుదే ఆ రాణిదే ఆ భాగ్యము ||మోహినీ ||

తల్లి క్షేమమ్ము కోరి కారడవిలోనికె పోయి
మహిషి మర్దనము సలిపేవు శివశౌరి తేజసముపేతా
పాండ్య పట్టాభిషేకం స్వీకరించేది లేదు
శరణము కోరేటి భక్తులకూ నీవభయ మీయంగ తలిచేవు
ఈ కొండపై అయ్యప్పవై ఆ కొండపై ఒక జ్యోతివై
జగతిని కాపాడగ నిలిచేవు లే
భక్తులను ధన్యలు చేయగ నీ సేవలో ||మోహినీ||

4

బజ్జోలాలీ బుజ్జికన్నా పాండ్యరాణి వూయలూపే
కొంచెం తెరచి కొంచెం మూసి
దోబూచులాడె దొంగా బజ్జో
జోజోలాలీ హాయిలాలీ తూగుటుయ్యాల్లో ఊగే మణి కంఠా.....
||జోజో ||

నాపాటే తేనెతేటై నీ నవ్వే వెన్నెలాయె
రానిదురా మెల మెల్ల మెల్లగాను
రారేయి చల చల్ల చల్ల గాను ||జోజో ||

ఎంత పుణ్యాం ఆ రాణి చేసుకుందో
ఎన్నో నోములు ఆ తల్లి నోచుకుందో
పెంచిన ప్రేమకు చలించి వెన్నలా! నువు కరిగిపోయావా! ||జోజో ||

అమెలో అమ్మనే చూచి మురిశావు
ఆ కన్న అమ్మ కన్నా పెంచేటి తల్లేమిన్నా ||జోజో ||

నను కన్నా తండ్రి జోజో నా బంగరు కొండా బజ్జో
నా చిన్నీ బాబూ జోజో నా ముద్దూ మురిపెం బజ్జో
నా కంటి పాపా జోజో నాదివ్య పుత్రా బజ్జో
కందోయి అరవిందాలు కమకమ్మగ మూయంగ
తియ్యని స్వప్నాలెన్నో కనవోయి బాలకుమార! ||జోజో ||

5

చెయ్యాలి చెయ్యాలి శబరి యాత్ర చెయ్యాలి
మోయ్యాలి మోయాలి ఇరుముడినే మోయాలి
చూడాలి చూడాలి మకర జ్యోతి చూడాలి
మొక్కాలి మొక్కాలి అయ్యప్పకు మొక్కాలి
అయితే దీక్ష శరణం - శరణం అయ్యప్ప ||చెయ్యాలి||

విభూతి చందనాలు కుంకుమమూ నొసటిపై
హరి హర అద్వైత భావాలకు సంకేతం
వెయ్యాలి మెడలోన తులసి మాల వెయ్యాలి
తొలి సంజా మలి సంజా శరణుఘోష చెప్పాలి
పవలూ రేయంతా స్వామిధ్యాసె వుండాలయ్య
నిలకడ రావాలని వేడుకోవాలి
మనసుకు సుఖశాంతులిచ్చేది అయ్యప్పే
ఆ స్వామి సేవలకే అంకితం తనువూ మనసూ
||చెయ్యాలి ||

దేహం ఆత్మ అనీ ఇన్నాళ్లూ భ్రమించాను
రాగంతో భోగంతో శరీరమె పోషించాను

ఏదో పుణ్యముండి జ్ఞానోదయ మయ్యింది
దైవమె దయతలచి సన్మార్గం చూపించే
భక్తి భావనతో పరవశించి పాడాలి బాణీ ఏదైనా ఫర్వాలేదు
పూలమాలలన్నీ స్వామికి అర్పించాలి
దారం ఏదైతే నేమి ||చెయ్యాలి||

6

చక్కనైన స్వామిరార ఎక్కడున్నాడు నీకు సాటి
నిక్కమైన దైవరాయ
చెట్టా పట్టా లేసుకుంటూ ఏవో ముచ్చట్లాడుకుంటూ
ఉల్లాసంగా నడచిరార!
పెద్దన్న గణపతితో చిన్నన్న మురుగన్ తో
కన్నులు విందులు చేస్తూ రావయ్యా ||చక్కనైనా ||

తొండంతో జల్లంగా జలకాలే ఆడంగ
గణపయ్య నవ్వేడంట తమ్ముళ్లను చూసి
కొమరయ్య సలపంగ పలువాస్త్ర విన్యాసం
చిత్రంగ చూశారంట ఆ అన్న తమ్ముళ్లు
అయ్యప్ప వేయంగ ఆ సూటి బాణాలు
పళ్లూ పూవులెన్నో ఒళ్లోకి రాలాయంట ||చక్కనైనా ||

ఆ మహాకాయంతో ఎలుకపై వస్తుంటె
ఆ బొజ్జ గణపయ్య కడు చోద్య మయ్యేను
ఆ నెమలి వాహనముపై కొమరయ్య వస్తుంటె
అందాలె చిందేనమ్మ పురివిప్పెను సంతోషం

పులి వాహనము నెక్కి అయ్యప్ప వస్తూవుంటె
కన్నులు చెదిరిపోయె ఒళ్లంతా పులకించెను ||చక్కనైనా ||

7

ధిం ధిం తకిట తోం చిందులేయరండి
తాళాల రవళి రమ్యగీత సరళి
తీగలై మ్రోగనీ భక్తి భావరసమై
శరణం శరణమయ్యప్పా స్వామి శరణ మయ్యప్పా
||ధింధిం||

నింగి ఈ నేలా నీ దివ్య గానాల మయమై
స్వరతోరణాలతో నీ గళము మెరిసెనులే
ఎరుమేలిలోన పేటతుళ్లి ఆడి స్వాముల వేడుకలో
మేళ తాళ ధ్వాన పంబ వాద్య ఘోష గిరులే మార్మోగ
స్వామి తింద్ర తింద్రతోం అయ్య తింద్ర తింద్రతోం
||ధిందిం||

స్వామీ స్వామీ అందరూ ఏ అరమరికలు లేని
ఎన్నో పూల పలువన్నెల పూలమాల కాదా
మా ఆత్మజ్యోతి వెలిగించినావు జ్యోతి స్వరూపడవై
ఏ గొప్ప బీద తేడాలు లేని నాట్యమే పేటతుళ్లి
స్వామి తింద్ర తింద్ర తోం అయ్య తింద్ర తింద్ర తోం
||ధిందిం||

8

ఉండేది అయ్యపోకడే ఉండేది అయ్యప్పే
పూరక చెడిపోకయ్యా పూర్కే చెడిపోకు
ఆ స్వామిని నమ్మేమంటే ఆపదలే రానేరావు
మోపేము నీపై భారం చూపవా నీదయా
కార్తీక మాసం రాగ కమ్మని వేళ
నీ దీక్ష చేపట్టేరు నిష్ఠాగరిష్ఠులై
అయ్యప్పలయ్యేరయ్యా అద్వైతం సిద్ధించేను
మానవుడే మాధవుడాయె భక్తులూ స్వాములై ||ఉండేది||

ఈ అల్లా కల్లోలంలో ఏదయ్యాశాంతి
లోభాలు స్వార్థాలయ్యా ఈ లోకమంతా
మోసాలు ద్వేషాలెన్నో మోహాలు ఎన్నో
భవ సాగర మీదాలంటే నీవేలే శరణము ||ఉండేది||

శరణాలు ఘోషిస్తుంటే అహమంతా మాయం
మాలోని రాగం ద్వేషం తృటిలో మటుమాయం
మా అంతరంగంలోని మాలిన్యం పోగొడుతుంది
నీవేలే శబ్ద బ్రహ్మవి స్వామియే అయ్యప్ప ||ఉండేది||

రవ్వల పందిట్లోకి రావయ్య అయ్యప్ప
మువ్వల పీఠంపైన మురిపెంగా కూర్చో
పచ్చల తోరణాలు నిత్యకల్యాణంగా
వైభోగభోగా లెన్నో మెండుగా దండిగాని ||ఉండేది||

అయ్యప్ప ఒడివాడ గజ్జెల పొన్నారి
కర్పూర హారతుల్లో కదువెల్లిపోరా
రాజాధిరాజా రారా రాజకుమారా రారా
తప్పట్ల తాళాల్తోటి నాట్యాలే చూడవా ||ఉండేది||

భగవానే భగవతి శరణం అయ్యప్పా శరణం
ఈశ్వరనే ఈశ్వరియే సామియే శరణం
విల్లాది వీరుడవీవె వీరమణి కంఠుడవే
అన్నదాత ప్రభువా స్వామియె అయ్యప్పా ||ఉండేది||

ఏంది విడప్పా త్తూక్కివిడప్పా స్వాములకే స్వామివి నీవు
రాళ్ల ముల్లబాటె అయినా పువ్వుల్లో పెట్టి తెచ్చావ్
నా తోడునీడలాగ నన్నంటి రావా స్వామి
అన్నీ వదిలేసి వచ్చాం స్వామియే అయ్యప్పా ||ఉండేది||

నీ శబరి పీఠం చేర్చి పద్దెంది మెట్లెక్కించి
నీ దివ్య దర్శన భాగ్యం కలిగించవయ్యా
నీ జ్యోతి దర్శనంతో మా ఆత్మజ్యోతి వెలిగె
మమ్ము విడనాడకయ్య స్వామియే అయ్యప్పా ||ఉండేది||

9

అరుణారుణ శబరిగిరి ఇరుసంధ్యా సమయంలో
ధవళాచల క్షీరజలధి చాంద్రీమయ తరుణంలో
పుణ్యాజనులకి తీర్థం ప్రసాదించు పురుషార్థం
అష్టదశ సోపానారోహణమే పాపహరం ||అరుణా||

భవపాదాంభోరుహ శ్రీ సన్నిధి కైవల్య పథం
జన్మ జన్మ కామి తార్థ సందర్శన సాఫల్యం ||అరుణా||

నాకఝురీ సరి సమాన పంపా వాహిని స్నానం
దుర్బల మానస చోదిత దురితాలకు పరిహారం ||అరుణా||

భక్తి సహన సమతా సుమ సురభిళమీ ఋతుపవనం
ఇష్టావాప్తికి ముక్తికి ఈ పుణ్య స్థలి యే స్థానం ||అరుణా||

10

భక్తి కన్నా వేరు మార్గమేమున్నది
అయ్యప్ప నీకు నా ఆత్మార్పణము తప్ప
గుండె సుడిగుండమై కుమిలి పోతుంటేను
మనసు విషవలయమై మండి పోతుంటేను
నిస్సహాయమ్ముగా నిట్టూర్పు దీనునకు || భక్తి||

కోరాను అసలైన కోర్కె ఏదో మరచి
పాడాను పాటలో ప్రాణముందని మరచి || భక్తి||

అజ్ఞాన తిమిరాన అలమటించే నాకు
ఇన్నాళ్లగా బ్రతుకు కన్నీళ్లగా కరిగి
కాల్వలై ప్రవహించి నీ కాళ్లు కడిగితే
పోవునా పాపాలు ఆరునా తాపాలు || భక్తి||

11

మనసు నీదెస లాగుతోంది శబరి గిరికి చేరమంది
తనువులోన చీమునెత్తురు ధార పోసయినా ||మనసు||

ఎక్కడయ్యా అయ్యప్పా నన్నక్కడకు కొనిపోవా ||మనసు||

అందరూ నీవారనెంచి ఆదరించేనే
నాకు మాత్రం నీవె దిక్కని నమ్మితలచానే
అంతటా నీవుందువని నా ఆత్మఘోషిస్తే
ప్రత్యక్షముగ నిన్ను చూడ ప్రతీక్షించానే ||మనసు||

ఏడ నున్నావయ్యప్పా నీ నీడకే కొనిపోవా! ||మనసు||

మరణ వేదనలో మనసు మగ్గిపోయేనే
నరక యాతనలో తనువు నలిగిపోయేనే
జీవనం వికసింపజేశే దేవదేవుడవే
సన్నిధానంలో నిలిపి సంరక్షింపగదే ||మనసు||

12

ఒక సారయినా నన్ను తలచేవా అయ్యప్పా అని పిలిచావా
అనుకుంటాడేమో అయ్యప్పస్వామి
అని కూడా లేదా అంతరంగములో ||ఒక||

కామ క్రోధం లోభం మోహం మద మాత్సర్యం
చుట్టూ ముట్టి నిన్ను మట్టి కరిపిస్తుంటే
మాయా మర్మం తెలిసి మాట వరసకయినా ||ఒక||

గాలీ నింగీ నేలా నిప్పూ నీరూ కలిసి
నీవైనావని తెలిసి నిత్యం ఘోషిస్తుంటే
అందులోనా వున్న ఆత్మజ్యోతిని చూచి ||ఒక||

13

నీ కరుణ లేనిచో నీ చూపు పడనిచో
నీ రూపు కనుటెలా అయ్యప్పా
నిను చేరుకొనుటెలా అయ్యప్పా ||నీకరుణ||

ఈ బాటలో నడచి నీ పాటలే పాడి
ఈ ముడుపు తీసుకుని ఈ బరువు మోసుకుని
ఏ రీతి రాగలను అయ్యప్పా
నీ మూర్తి కనగలను అయ్యప్పా ||నీకరుణ||

మనసు నిన్నే తలిచి మారు ధ్యాసేలేక
ముందడుగు వేయగా ముసురు కొనె మోహాలు
స్థిర చిత్తమే లేదు అయ్యప్పా
చిర నిశ్చయము రాదు అయ్యప్పా ||నీకరుణ||

కోప తాపాలతో రాగద్వేషాలతో
పెనుగులాడే మనసు ఊగులాడే తనువు
కట్టడికి లోబడదు అయ్యప్పా
కొట్టు మిట్టాడుతూ అయ్యప్పా ||నీకరుణ||

14

అంధకార జీవితాన ఆరిపోయే కనులలోన
నిన్ను చూచే ఆశ ఒకటే
నిలుపుచున్నది ప్రాణమూ-నా ప్రాణము ||అంధ||

ఎంత కాలము వెలుగునో ఇది ఎప్పుడారి పోవునో
బ్రతుకు దీపము ఉండగానే పడుచు లేచుచు రావలె
నిన్ను చేరుకోవలె నమ్మురానీ అయ్యప్పా ||అంధ||

నాల్కపై నీ నామ స్మరణ కనులలో నీ కాంతి ప్రసరణ
ఎడదలో నీ భక్తి భావన చెదర నీయకు దేవరా ||అంధ||

గుండె నీ గుడి చేరుదాకా ఆగనీయక సాగనీ
తనువు నిను దర్శించు దాక కాలు సేతులు ఆడనీ
||అంధ||

15

ఆత్మజ్యోతి వెలగనీ అందు నిన్ను గాంచనీ
అంతరాత్మ నీవేనని ఎఱుక మాకు కలుగనీ

ధనాపేక్ష పెచ్చు పెరిగి తలకు కనులు మొలిచినా
కనులు మూసి కాంక్షలన్నీ కలనైన స్మరించకు ||ఆత్మ||

విషయ వాంఛ లెగసి వచ్చి తనువు తలుపు తట్టినా
కలుషము చొరనీయకు ||ఆత్మ||

స్వార్థ చింతలోన బుద్ధి సాగి నిక్కి నీల్గినా
నేను నాదనేది ఏది లేదనేది మరువకు ||ఆత్మ||

16

ఋణ పడివున్నాను స్వామి జీవ కోటిలో మానవ జన్మను
మా కొసగిన నీకు ||ఋణ||

మంచి చెడ్డల ఒడ్డుల నోరసి ఈ జీననమే పరుగిడుతుంటే
పాప పుణ్యముల భారము మోసి జీవిత రథమే సాగుతుంటే
ఆపేది నీవే అయ్యప్పా కాపాడేది నీవే అయ్యప్పా ||ఋణ||

కీడును చేసే కీచకాధముల దురితములంటించే దుష్టస్వభావుల
కళ్లు తెరిపించి కల్మషముల నుంచి
ధరణిని నడిపించు ధర్మపథములో
మానవ జన్మం అయ్యప్పా
మలినం కానీకు అయ్యప్పా ||ఋణ||

17

అయ్యప్ప స్వామీ అంతర్యామీ
నీ దయ లేమి నా నేరమేమి
ఈ భక్తురాలిని రానీయవేమీ ||అయ్యప్పా ||

గుప్పెడు గుండెను గుడిగా మలిచి
ఆ గుడిలో నిను తిరముగ నిలిపి
ఆరాధించాను ఇన్నాళ్లు
అభిషేకించాను కన్నీళ్లు ||అయ్యప్పా ||

పుడమి తల్లి ఎద శబరి గిరే కద
అట వెలసిన నీ పాద ధూళిలో
అణువుగా నైన ఆదరించవా
ఈదీనురాలి ఇరుముడి గొనవా ||అయ్యప్పా ||

అంతరంగమున అంతర్యామివి
బహిరంగము సర్వాంతర్యామివి
ఇంటా బయటా దర్శన మిచ్చి
ఇహ పర సుఖముల ఈయగదయ్యా ||అయ్యప్పా ||

18

మేలుకో అయ్యప్ప స్వామి మేలుకో
మా మేలు కోరే దేవరా మమ్మేలుకో| ||మేలుకో||

మానవతనే మరచిపోయి సానుభూతిని కోలుపోయి
నిదురలో మునిగున్న జగతిని మేలు కొల్పే దేవదేవా ||మేలుకో||

ఎల్లవేళల చల్లగా లోకాలనేలే ఏలికా
కన్నుమూయని నిన్ను మేము
మేలు కొల్పుట వింతగాదా || మేలుకో||

వెలుగు చీకటులను సృజించే
నిదురమెలకు వలను ఘటించే
జగన్నాటక సూత్ర ధారీ
నిదుర ఎఱుగని నిన్ను మేము
మేలు కొల్పుట లీలగాదా ||మేలుకో||

19

పంకజ మాఎద పంకిల మా మది
తనువున కమ్మిన పెనుచీకటిలో
అయ్యప్పా శరణమయా మా ఆశా కిరణమునీవయ్యా ||పంకజ||

మాటకు చేతకు మధ్యన పొంతన
నీ గీతావళి నిలిపెను వంతెన అయ్యప్పా శరణమయా
అయ్యప్పా శరణమయా మా ఆశాకిరణమునీవయ్యా ||పంకజ||

సజ్జన సంగతి మాకు సద్గతి సద్గురు భక్తి మాకు విముక్తి
అయ్యప్పా శరణమయా మా ఆశా కిరణమునీవయ్యా ||పంకజ||

20

కలియుగ తారకమంత్రం కనివిని యెరుగని తంత్రం
స్వామియె శరణమయ్యప్పా శరణం శరణం అయ్యప్పా ||కలియుగ||

నోరు మంచిదైతే ఊరు మంచి దౌను
సామోపాయ మిదే తరుణోపాయమిదే
భవ తరుణో పాయమిదే || కలియుగ ||

లేని వారికిస్తే లేమి లేదు ఇలలో
దానోపాయమిదే తరుణోపాయమిదే
భవతరుణోపాయమిదే ||కలియుగ||

సద్గుణాల స్నేహం దుర్గణాల వైరం
భేదోపాయమిదే తరుణోపాయమిదే
భవ తరుణోపాయమిదే || కలియుగ ||

పాపానికి శిక్షా పడితేనే రక్షా
దండోపాయమిదే తరుణోపాయమిదే
భవ తరుణోపామిదే || కలియుగ||

21

మాలికాపుర దేవినే అడుగుతున్నా స్వామినే
నేటికైనా ఏనాటికైనా నన్ను పరిణయమాడరావా ||మాలికా||

కన్నెసామి రాకపోతే
కల్యాణం నీకు నాకు అన్నావో అయ్యప్పా
అందుకే నిరీక్షణం అయ్యప్పా నీకోసం ||మాలికా||

లోకంలో ఎన్నెన్నో ఆకర్షణలున్నాయి
అన్నీ త్యాగముచేసి కన్నెసాములొస్తుంటే
అది నీ మహిమనుకోనా నా కల ఫలియించేనా
ఇక నా గతి ఇంతేనా || మాలికా ||

అహరహమూ విరహంలో నీ చెంతనే కొలువున్నా
ఎడతెగనీ ఎడబాటే ఎంతో మధురమ్మాయె
తినగా తినగా వేము తియ్యన అయ్యప్పా || మాలికా ||

కాలాంబరాలతో కారుమబ్బుల వోలె
శబరిగిరి మీదికి శాంతగంభీరముగ
అరుగుదెంచే మయ్య అయ్యప్ప స్వామి
స్వామియే శరణం శరణమయ్యప్ప ||కాలా||

మెరుపులై యిరుముడులు మెరిసిపోవంగ
వెన్నెల చందనము వెల్లివిరియంగ
సంజకెంజాయలై తిలక మమరంగ
స్వామియే శరణం శరణం శరణమయ్యప్ప ||కాలా||

ఉరుములై శరణాలు మారు మ్రోగంగ
చినుకులై పన్నీరు చిమ్ముచుండగ
నీ దయా వీచికలు సేద తీర్చంగ
స్వామియే శరణం శరణమయ్యప్ప ||కాలా||

కాలుకిందా రాళ్లు పూలు పూయంగ
గుచ్చుకున్నాముళ్లు పులకలై పోవ
యుగములే క్షణములై గడచిపోవంగ
స్వామియే శరణం శరణమయ్యప్ప ||కాలా||

23

మా పాటల పరిమళము పూంగా వనము
మా మాటల మెత్తదనము ఆ తోటల పూలె కదా
మా భక్తి తీయదనము ఆ పూవుల తేనె కదా
హరోం హర తనూభవ అయ్యప్పా పరాత్పరా ||మాపాటల||

మంగళకరగళములతో భజనసేయ నిమ్ము
పావన జీవితమంతా సేవచేయ నిమ్ము
తనుపాపలె దీపాలై కలకల వెలిగిస్తాము
కరతాళ ధ్వనులనే గంటలు వాయిస్తాము
అయ్యప్పా పరాత్పరా హరోం హర తనూ భవ ||మాపాటల||

మాకు నీవె శరణమ్మని మాలలు ధరియించాము
దిక్కు మాకు నీవేయని దీక్షను గైకొన్నాము
కొండా కోనల గుండా కూటమిగ వచ్చేము
అభయ హస్తమిచ్చి మమ్ము ఆదుకొమ్ము అయ్యప్పా
హరోం హర తనూ భవ అయ్యప్పా పరాత్పర ||మాపాటల||

24

శిలా ప్రతిమలా నన్నిలా నిలవనీ
కరాలు మోడ్చి నిన్నలా కొలువనీ
నీ చెంత అయ్యప్పా ఏ చింత లేకుండా ||శిలా||

ఏకాంత దర్శనం ఎపుడైన కలుగునా
పాషాణ హృదయం పల్లవించి పూయునా ||శిలా||

నీ చూపు పడగానే నిలువెల్లా పులకించి
నా దేహ శిల్పమే నాట్యాలు సల్పునా ||శిలా||

25

శివకేశవ నందనా! చర్చిత విబూది హరిచందనా
బాలార్క చింబాననా! దుష్కార్య పరితప్త దీనావనా!
తవ చరణమే మమ శరణము
నీ నామము మా సేమము ||శివ||

దివిలోన ప్రభవించి భువికేగ తెంచితివి
మము బ్రోవగా దేవరా కలిలోక వాసులను
కరుణింపగానెంచి శబరిగిరి వెలిశావయా ||శివ||

పాపాల కూపాల పడి మగ్గి నామయ్యా
గతిలేని కడుదీనులం నీ దీక్ష పట్టేము
నిను శరణు వేడేము మమ్ము ధరించాలయా ||శివ||

ఉరుములై శరణాలు మారు మ్రోగంగ
చినుకులై పన్నీరు చిమ్ముచుండగ
నీ దయా వీచికలు సేద తీర్చంగ
స్వామియే శరణం శరణమయ్యప్ప ||కాలా||

కాలుకిందా రాళ్లు పూలు పూయంగ
గుచ్చుకున్నాముల్లు పులకలై పోవ
యుగములే క్షణములై గడచిపోవంగ
స్వామియే శరణం శరణమయ్యప్ప ||కాలా||

23

మా పాటల పరిమళము పూంగా వనము
మా మాటల మెత్తదనము ఆ తోటల పూలె కదా
మా భక్తి తీయదనము ఆ పూవుల తేనె కదా
హరోం హర తనూభవ అయ్యప్పా పరాత్పరా ||మాపాటల||

మంగళకరగళములతో భజనసేయ నిమ్ము
పావన జీవితమంతా సేవచేయ నిమ్ము
తనుపాపలె దీపాలై కలకల వెలిగిస్తాము
కరతాళ ధ్వనులనే గంటలు వాయిస్తాము
అయ్యప్పా పరాత్పరా హరోం హర తనూ భవ ||మాపాటల||

మాకు నీవె శరణమ్మని మాలలు ధరియించాము
దిక్కు మాకు నీవేయని దీక్షను గైకొన్నాము
కొండా కోనల గుండా కూటమిగ వచ్చేము
అభయ హస్తమిచ్చి మమ్ము ఆదుకొమ్ము అయ్యప్పా
హరోం హర తనూ భవ అయ్యప్పా పరాత్పర ||మాపాటల||

24

శిలా ప్రతిమలా నన్నిలా నిలవనీ
కరాలు మోడ్చి నిన్నలా కొలువనీ
నీ చెంత అయ్యప్పా ఏ చింత లేకుండా ||శిలా||

ఏకాంత దర్శనం ఎపుడైన కలుగునా
పాషాణ హృదయం పల్లవించి పూయునా ||శిలా||

నీ చూపు పడగానే నిలువెల్లా పులకించి
నా దేహ శిల్పమే నాట్యాలు . సల్పునా ||శిలా||

25

శివకేశవ నందనా! చర్చిత విబూది హరిచందనా
బాలార్క చింబాననా! దుష్కార్య పరితప్త దీనావనా!
తవ చరణమే మమ శరణము
నీ నామము మా సేమము ||శివ||

దివిలోన ప్రభవించి భువికేగ తెంచితివి
మము బ్రోవగా దేవరా కలిలోక వాసులను
కరుణింపగానెంచి శబరిగిరి వెలిశావయా ||శివ||

పాపాల కూపాల పడి మగ్గి నామయ్యా
గతిలేని కడుదీనులం నీ దీక్ష పట్టేము
నిను శరణు వేడేము మమ్ము ధరించాలయా ||శివ||

26

అంధకార బంధురం అవని జీవితం
మకర జ్యోతి దర్శనం మాకు తారకం
శబరిగిరి సందీపా అయ్యప స్వామీ
లోకానికి సద్గతి కలిగించు దేవా
శరణుస్వామి శరణు స్వామి తారక ప్రభు స్వామి
నిను వీడము మము వీడకు నిర్నిమేషమైనా ||అంధ||

ముందునుయ్యి వెనుక గొయ్యి కలియుగ మందు
అడుగడుగున అనర్థాలు ఏదీదారి
స్వార్థలోభముల పొందికలో పడిపోయాము
నీవేమా శరణాగతి కలియుగ వరదా ||అంధ||

అందరిలో బడబాగ్ని అరిషడ్వర్గం
శరణుఘోష తోడ పటా పంచలు చేసి
అహంకార తిమిరంబు అంతయు పోగొట్టి
అంతరాత్మ వెలిగించుము జ్యోతి స్వరూపా ||అంధ||

27

జై కన్నెస్వామి చిందులు చిందర తకతోం
అహ నీవేలే స్వామికి ముద్దూ మురిపెం ధిమితోం ||జై||

స్వామి నిత్య బ్రహ్మచారి నీవల్లే కాదా
స్వామీ స్వామని తీయని పిలుపే మైమరపిస్తుంది
మణికంఠా అంటూ నిన్నూ పిలిచేటివారే అంతా
ఏనాడు ఎరుగవులే నీ వింతటి అనుభూతి ||జై||

నీలోని తేజంచూస్తే అందరికీ వింత
భువిపైన వెలసిన స్వామి నీవేలేనంట
నీమేనె పుప్పొంగింది భక్తి భావంతో
నీలోన మార్పు తెచ్చే సజ్జన సాంగత్యం ||జై||

మండలాన్ని పూర్తి చేసి యిరుముడి తలపెడితే
లోకమంతా స్వాముల మయమై గోచరిస్తుంది
స్వామి తిందర తోం తోం అని పేట తుళ్ళాలి
పద్ధెనిమిది మెట్లెక్కి నువ్వు అయ్యను చూడాలి ||జై||

అయ్యప్పా స్వామి అయ్యప్పా
అయ్యప్పా స్వామి అయ్యప్పా
అయ్యప్పా స్వామి అయ్యప్పా

28

యిరుముడి తలపై మోపంగానే
ఏమీ పులకింత-భక్తితో
ఆనందాశ్రులు చక్కిలి జారెను
పరవశ భావముతో-అయ్యప
నను నేను మరచితినే నీ వెదలో నిలచితివే
శబరీ శైల నివాసా-భక్త జనాత్మనివాస ||యిరు||

ఎండలు వానలు ఆకలి దప్పులు
ఏమియు ఎరగములే-యాత్రలో
మా చరణాలకు శిలలే పూలై
నీ దయ నడిపించే-త్రోవలో ||యిరు||

అదృశ్యుడవై ముందర నడిచే
ఆపద్బాంధవుడా -మొరలాలించి మముపాలించి
సన్నిధి చేర్చవ స్వామి-అయ్యప్ప ||యిరు||

29

స్వర్ణగిరిని వెలిసినావు స్వామి అయ్యప్పా
బ్రతుకు బంగరు బాటలో నడపించరావయ్యా ||స్వర్ణ||

ఇహపరాల ఇరుముడి మోసుకొస్తిమి తలనిడి
ఇహము నుంచి ముక్తిని పరమునందను రక్తినీ
ప్రసాదించు జ్ఞానతేజ ||స్వర్ణ||

క్షణికసుఖములు త్యజించి నీలివలువలు ధరించి
మాలమెడలో ఘటించి నియమాలు నిష్ఠలు వరించి
శరణమని వచ్చేమయా ||స్వర్ణ||

ఈతిబాధలు కలతలు పాలుమాలిన చేతలు
పరులు నొచ్చే కోతలు అహము పెంచేరాతలు
వీడి వచ్చేమీశ్వరా ||స్వర్ణ||

30

పదరాపద శబరిగిరి పదరా పదపదరా
కాంచనస్వామిని కాంచగ కైవల్యము కదరా
పరమపదము శబరీశుని పావనదర్శన భాగ్యము ||పదరా||

సుఖదుఃఖ సమాహారము సూచించే గిరిమార్గము
ఆరోహణ మవరోహణ మీయాత్రా పరమార్థము ||పదరా||

సూదులవలె కఠినశిలలు పాదాబాధా కరములు
అయ్యప్పా అనగానే అంతా మెత్తందనమే ||పదరా||

ఎవరెవరో ఎచటివారో ఎల్లరు సరిసమానులే
చెలిమిభక్తి కలిసిన జీవాత్మల స్వాములము ||పదరా||

31

అనవో వినవో అయ్యప్పనామము
అనినా వినినా అంతా శుభమే || అనవో||

పాడవో ఆడవో పరవశభారమున
హరిహరసుతుని ఆటలు పాటలు || అనవో||

ముందుగ విందుగ మూలగణపతిని
మ్రొక్కిప్రదక్షిణ ముదమున చేయవో || అనవో||

చనవో కనవో షణ్ముఖ స్వామిని
పురివిప్పినమది పులకరించగా || అనవో||

32

కనరాక మదిలోన కదలాడుదైవమా
కనదాక నడిపించు కరుణాంతరంగమా ||కనరాక||

ఎడతెరిపి లేనిది ఎడద వ్యాపారము
ఎడనెడను అయిన నిను తలప ఎడమీయవే ||కనరాక||

అడుగడుగునా అడుగు లరిగి పోయెనుదినము
నీ గుడికి దారెటో అడుగ నిమ్మొకసారి ||కనరాక||

చేతలెన్నో చేసి చేయ తిరిగెను గాని
చేతులొకసారైన జోడించనీ నీకు ||కనరాక||

సర్వదేవతా వినతి

1

విను తింతు విష్ణుపతీ భజింతు నిన్నే గణాధిపతీ
పొంచే ఆటంకాలన్నీ తుంచే ఓ లంబోదరా
పొంగే సిరుల నీయవా విఘ్నేశ్వరా!

నీ మేనికాంతి నీలి మేఘచ్ఛాయ
నీ ఏక దంతంబు మెరిసిందిలే - మెరుపై మెరిసిందిలే
నీ వక్రతొండం అదే ఇంద్రచాపం
నీ మాటే మేఘాల గర్జనములే - గభీర గర్జనములె
స్రవియించు మదజలము మాపైని వర్షంబుగా
మా కోర్కె పండించు హర్షంబుగా
నీ పూజే మహా భాగ్యం మా జన్మే మహా ధన్యం
వాతాపి గణపతిం భజే. ||విను||

అయ్యప్పస్వామి పళని సుబ్రహ్మణ్యాలు
నీ ముద్దు తమ్ముళ్ళు నిను చేరగా -ముద్దు మురిపాలతో మీరు
లీలా విలాసాలలో తేల- అది చూచి
తల వూచి సతీపతులు పులకించగా - తనువు పులకించగా
ఆ దివ్య దృశ్యంబు తల పోయగా
మాహృదయ పద్మాలు విరబూయగా
నీ స్మరణే నిత్యానందం నీ సేవే మాపరమార్థం
ఓ కన్నెమూల గణపతింభజే ||విను||

2

ముని సతు లార్వురు ముచ్చటగా చనుబాలొసగగ పెరిగితివి
స్కంధ మహిమ వర్ణింపగ తేన్ తమిళైన
తేటతెనుగుకైన వశమా
అపర్ణ జననీ స్థాణువు జనకుడు విశాఖనామము నీది
ఐనా మాకిటు అభిమత ఫలముల నిచ్చే
కార్తికేయుడా వింతయెకాదా నాట్యమయూరీ వాహనుడా
విఘ్నేశ్వరునికి తోబుట్టువుగా
శ్రీవల్లిపతీ దేవసేనప్రియమురుగా సుఖశాంతులిమ్ము మురుగా
కరుణించు మమ్ము మురుగా మురుగా మురుగా ||ముని||

పుణ్యనదులలో తీర్థమాడుతూ అన్నిక్షేత్రములు దర్శించి
సర్వలోక ప్రదక్షణ మొనరించి
ముందు వచ్చిన వారికే నాయకత్వం
ఈ పరుగు పందెమున ఓడిపోయినా
అన్న విజయమును హర్షించి

నీ వినయ గుణమునకు సేనాధిపత్యం
తండ్రిమెచ్చి వరమిచ్చెకదా ||ముని||

లోక కంటకుడు తారకాసురుడు ఆక్రమించగ స్వర్గాన్ని
ఆ సురలు దద్దరిల్లి శరణువేడగా
సాటి లేని మేటి శూరుడవై
ఆ అసుర అసువులను మట్టు పెట్టిన
లోక రక్షకుడు నీవయ్యా
ఆ మహిషిని కూల్చిన అయ్యనయ్యప్ప
తమ్ముడే నీకు కొమరయ్యా ||ముని||

3

ఘలుఘల్లున తెలిమువ్వల వడి సవ్వడి
జడివెల్లువ దేవికౌమారీ నిను
కనినప్పుడు వినినప్పుడు నిలువెల్లను
ఝలు ఝల్లను మాకూ భక్తులకూ ||ఘలు||

సిగపువ్వల చిరునవ్వుల సిరివెన్నెల
విర జిమ్మగ అంబా జగదంబా- నీ
ఎర ఎఱ్ఱని వలిపెమ్ముల కిరణమ్ములు
ఎగజిమ్మగ రావా కనరావా ||ఘలు||

నవరత్నపు చెవికమ్మల అరుణచ్ఛవి
నునుబుగ్గల పైపై తారాడా-నీ
కుచయుగ్మపు పయి సొమ్ములు
సరసమ్మున రసనాట్యము ఆడా పారాడా ||ఘలు||

మధుపమ్ములు ఝము ఝమ్మని ముఖ పద్మము
పయి చిమ్మగ దుర్గా నవదుర్గా-ఆ
ఎలతుమ్మెద గమి ఒప్పెను నయనమ్ముల
అసితోత్పల మాలా వీక్షణమై ||ఘలు||

ముగురమ్మల పరువమ్ములు గరువమ్ములు
మురిపెమ్ముగ చేరి ఏకంగా-ఆ
సకలమ్మును పెనుశక్తిగ ఒకమూర్తిగ
సమకూర్చిన కాళి కంకాళి ||ఘలు||

బలగర్వితు అతి దుర్మతి మదమెక్కిన
మహిషమ్మను చీల్చి చెండాడి-ఆ
కదనమ్మున విజయమ్మును ఘనకీర్తిని
నిలబెట్టిన చండి చాముండి ||ఘలు||

4

ఫాలాక్షా హరొంహరా ఫాలనేత్రం జ్వలించకు
శూలపాణి శూలాన్ని ఝళిపించకూ పాములు బుసకొట్ట
గరళము వెలిగ్రక్క ప్రళయము తెరుము భువనాలకు ||ఫాలాక్షా||

ధర్మం పెడదారిలో అన్యాయం సుడిగాలై
జీవితరథమే గతిమారి మానవత్వం బలిఅయె
దానవత్వంలో క్రోధం రగులంగా కంపించిపోయావు ||ఫాలాక్షా||

శంభో మహాదేవ జగమంతా వణికెను
మాకర్మ ఫలమనీ ఉపేక్షించకూ

నీ యాజ్ఞలేనిదే నీడైనా కదిలేనా
మముగన్న తండ్రీ దయచూడవా ||ఫాల్గుణ||

5

శ్రీ రామ చంద్ర పాహిమాం
కల్యాణ గుణధామ కరుణాంతరంగా
రాఘవేంద్ర జయ జానకి పతి
నీల మేఘ శుభ జ్వలితాంగా

తారక మంత్రం రామదాసులకు మోక్షపదసతి నిచ్చె
పరమ కిరాతక వాల్మీకులనే
చేసె కర్తగ రామాయణమునకు ||శ్రీరామ||

తులసీ దాసు నీ భక్తి సాగర మగ్నులై
నీ మానస చరిత వ్రాసె
మముకన్న రామయ్య కటాక్షించ వేమయ్య
మనసు ప్రశాంతిగ చేసి || శ్రీరామ||.

6

నరసింహ దేవరా సింహాచలాధీశ
ప్రహ్లాదరక్షకా ఉగ్రరూపా
నీ నామస్మరణమే భవభయ హరం స్వామి
హృదయాలయంలో నిలిచిపోవా ||నరసింహ||

అసుర సంహారార్థం ఉగ్రస్వరూపం
దీనావనార్థం శాంతరూపం

అతి ఘోరరాక్షసుని అతి భీకరంగా దునిమి
ప్రహ్లాద బాలకుని రక్షించినావే ||నరసింహ||

వరగర్వమే బలిసి నాస్తిక దుర్మతిని
అణచివేశావయ్య లోకహితమై
అధికారధనమదంతో కన్నుకానని జనుల
హృదయాలనే చీల్చి చెండాడవే ||నరసింహ||

7

వీణావాదిని విరించిరాణి వేదవిద్యా విహారిణీ
సురుచిర బంభర సునీలవేణీ సూక్తి సుధామయ సుభాషిణీ

వికసిత పద్మ దళాయతలోచని చారువికస్వర వారిజవాసిని
సత్వగుణోజ్వల సదమల శోభిని
సకల వియచ్చర సంస్తుత భాసిని ||వీణా||

కవివర బుధజన భావాంబరమున విహరించే విశారద శారద
శుక పిక గీతాలాపార్ణవమున
కదలాడే సరస్వతి భారతి ||వీణా||

చుక్కలనేలే చక్కని జాబిలి నిసిగపూవై విరిసే వెన్నెల
నాలుగు మోములు కలిసే కూడలి
నిగమోద్యానం నీ క్రీడాస్థలి ||వీణా||

మనసే లేనిది మనిషే లేడు మనిషే లేనిది జగమే లేదు
జగతికి బ్రహ్మ జన్మ స్థానము
బ్రహ్మాణి నీవే ఓ వాగ్దేవి ||వీణా||

మంత్రాధీనం సమస్తవిశ్వం విశ్వం శబ్దాశ్రయ ప్రారంభం
ప్రారంభానికి మూలము నీవే
శబ్ద ప్రపంచ సామ్రాజ్ఞీ ॥వీణా॥

8

ఓ వెంకటారమణ నిను చూడగల్గితి
ఈ తనవే పులకించి ఇన్నాళ్ళకీ
హరి నామకీర్తన నినదించె తిరుపతి
వైకుంఠ మేకదా నా కళ్ళకి ॥ఓ॥

ఏడు కొండలమీద ఎక్కికూర్చున్నావా
ఎవ్వరికీ అందక తిరుమలేశా
భవ బంధమే త్రెంచి వచ్చేది ఎవరని
ఎదురు చూస్తున్నావ వెంకటేశ ॥ఓ॥

పాపపంకిలమయిన బ్రతుకెంతో దుర్భరం
ఉద్ధరించేవాడు నీవేనయా పంకజమైపూచి పరిమళజ్ఞానాన్ని
పంచియిచ్చే స్వామి నీవేనయా ॥ఓ॥

9

మాబాబా వస్తుంటె చిరునవ్వులతో
భక్తిరసం ఉప్పొంగె అహ నింగినేల
ద్వారకమాయి ప్రాంగణానికి ఊరేగింపుతో
ఆ చావిడ ఉత్సవ వేడుక చూడని జన్మఎందుకు
ద్వారకమాయీ షిరిడీవాసా సాయీశా ॥మాబాబా॥

మద్దెల చిడతలు కంజిరా వీణా బాకా తాళాలు
మిన్నుముట్టగ మ్రోగంగ భజనలు చేయగ ఆశ్రితులు
యిరు కెలకుల పలుదివిటీలు శోభలనించుచు వెలగంగ
తోరణములతో పల్యంకం అలంకరించిరి సిద్దంగా ॥మాబాబా॥

కఫనీ తొడిగిరి అందంగా జలతరు సెల్లావేశారు
కలికి తురాయిని పెట్టేరు వింజామరుల వీవెనలో
సాయినాథ మహరాజుకి జై అంటూ గళములు మ్రోగంగ
చావిడి వుత్సవ వైభవానికి సాయిబాబా స్వాగతం ॥మాబాబా॥

10

చందన కుంకుమ పసుపు పారాణితో
మహాలక్ష్మిరావా మా ప్రాంగణసీమను
పావనం చేయగ మహాలక్ష్మి రావా ॥చందన॥

పూర్ణకుంభం మాహృది కలశం స్వాగతం బీయగా
మా పాటలు పువ్వులై తలపులు మధువులై పూజలు సేయగా
॥చందన॥

జలజల నీదయ వర్షించగదే సంపద పండగా - మాజీవితం
పచ్చగా నిత్యకల్యాణమై శుభములేదండిగా ॥చందన॥

గలగల కంకణ కరకమలముతో దీవెనలె ఈయవా - మా
కోరిన కోర్కెలు తీరేరీతిగ బ్రోవవె ఓ దేవి ॥చందన॥

11

జైమేరు సమాన మారుతి దేవర జైజై
జై రామాయణంబున రత్నమాలాజైజై || జై ||

ఆ పార్ధు జండాపైన శక్తిగ నిలిచేవు
ఆ పారావారంబెంతో అవలీలగ దాటి
నీ వంటి భుజబలశాలి ఎక్కడుంటాడు
ఆ భక్తి యుక్తి శ్రద్ధా శక్తి మాకు ఇవ్వాలి || జై ||

రామనామం ఏ చోటుంటె ఆచోటుంటావు
సీతమ్మ శోకం అంతా ఇట్టె తీర్చేవు
నీవేలె మా లక్ష్మయదొరకు ప్రాణం పోశావు
ఆ చీకు చింతా లేని చిత్తం మాకు ఇవ్వాలి || జై ||

నీ కన్నా మాకెవరయ్యా ధైర్యమియగలరు
నిన్ను చూస్తె పారిపోవు భూతప్రేతాలు
శ్రీరామగానామృతాన్ని గ్రోలిసోలాలీ
భక్తి బావం నింగి నేల మారు మ్రోగాలీ || జై ||

భజనలు

1

భక్తజన సేవిత శరణయ్యప్పా
హేశబరినాథ శరణమయ్యప్పా
లోక గురుస్వామి శరణమయ్యప్పా
స్వామియే శరణం శరణమయ్యప్పా
అఖిలలోకాధార శరణమయ్యప్పా
స్వామియే శరణం శరణమయ్యప్పా
భక్తజన సేవిత శరణమయ్యప్పా

2

అయ్యప్ప చరణం అయ్యప్ప చరణం
అయ్యప్ప చరణం భజే
అయ్యప్ప చరణం అయ్యప్ప చరణం
అయ్యప్ప చరణం భజే
కైలాస తుల్యం వైకుంఠతుల్యం
ఈ శబరిగిరి నిలయం
ఆత్మాభిరామం అపురూపతేజం
అయ్యప్ప చరణం భజేస్వామి
అయ్యప్ప చరణం భజే

3

స్మిత స్మిత సుందర ముఖారవింద
శరణు శరణుమయ్య అయ్యప్ప
శరణు శరణు మయ్య అయ్యప్ప
శరణు శరణు మయ్య అయ్యప్ప
మకర జ్యోతి ప్రియుడే అయ్యప్ప
శరణు ఘోషప్రియుడే అయ్యప్ప
వేద ఘోష ప్రియుడే అయ్యప్ప ||స్మిత||

ఘృతాభిషేక ప్రియుడే అయ్యప్ప
క్షీరాభిషేక ప్రియుడే అయ్యప్ప
మధు అభిషేక ప్రియుడే అయ్యప్ప ||స్మిత||

చందనాభిషేకప్రియుడే అయ్యప్ప
కుంకుమాభిషేకప్రియుడే అయ్యప్ప
భస్మాభిషేక ప్రియుడే అయ్యప్ప

నారికేళప్రియుడే అయ్యప్ప
ఇరుముడి ప్రియుడే అయ్యప్ప
అలంకార ప్రియుడే అయ్యప్ప ||స్మిత||

4

అయ్యప్ప స్వామిజై హరిహర తనయ జై
సుందరాకార వీర చిన్ముద్రజై
సామిజై సామిజై స్వామిజై
శరణు శరణు శరణు స్వామిజై

పేట తుళ్లి ఆడిపాడి
ప్రేమ మీర భక్తు లెల్ల
శరణుకోశ ఘోష తోడ శరణు వేడగా
స్వామిజై స్వామిజై స్వామిజై
శరణు శరణు శరణు స్వామిజై
స్వామిజై గురు స్వామిజై అయ్య స్వామిజై
అప్పా పట్టబంధాసనాజై ||అయ్యప్ప||

5

అయ్యప్ప కిదె స్వాగతం
స్వామి అయ్యప్ప
శ్రీ అయ్యప్ప
మన అయ్యప్ప కిదె స్వాగతం ||అయ్యప్ప ||

హరి హర రూపా ద్వైత భావమున
పందళ రాజుకు మణి కంఠుడవై పేరిందేవికి ముద్దుల బాబుగ
అవతరించిన అద్భుత స్వామివి నీవేకదా.. ||అయ్యప్ప||

సకల విద్యలు తృటికాలములో
సాకల్యంబుగ నేర్చితివయ్య గురుదక్షిణగ గురుకుమారునికి
పలుకులనొసగిన అద్భుతస్వామివి నీవేకదా ||అయ్యప్ప||

అరిషడ్వర్గము లావహించగ
కన్నూమిన్నూకానని మహిషిని
లోకహితార్థము హతమొనరించి
పులిపై వచ్చిన అద్భుత స్వామివి నీవేకదా ||అయ్యప్ప||

భక్తకోటికి ముక్తి నొసగగ
స్వాములకే గురు స్వామివినీవై
శబరి శిఖరమున వెలసితివయ్యా
మకర జ్యోతివి - అద్భుత స్వామివి నీవేకదా ||అయ్యప్ప||

6

కన్నెసామి నౌక సాగి పోతున్నది
ఈ భజన తరంగాల సొగసైన త్రోవ
పైమీది అయ్యప్పా దీవెనలూ కురియా
దీవెనలో ఒడలంతా పులకించిపోవా

హైలెస్సా హైలే హైలే
హయ్యారే హాయరె హయ్యా హైలే ||కన్నెసామి||

ఎందరెక్కినాగానీ ఇంకా చోటుంటుందీ హోయ్
శతకోటి కంఠాలు శరణంటూ వేడగా || కన్నెసామి||

తెడ్డెయ్య పని లేదు చుక్కానీ ఆస్వామే హోయ్
తెరచాప పనిలేదు నడిపించే దయ్యప్పే || కన్నెసామి||

డబ్బిచ్చి ఎక్కలేరు ఎంతగొప్ప వారైనా హోయ్
నామంబు పలికితే నావసాగిపోతుందీ || కన్నెసామి||

బీదాగొప్ప జాతిమత కులభేదాలేలేవు హేయ్
అందరికి శరణాగతి అయ్యప్ప నౌకయే || కన్నెసామి||

7

మాలలెయ్యండయ్యా - పువ్వల మాలలెయ్యండయ్యా
అయ్యప్ప సాముల అందాల మెడలో ||మాల||

మల్లెల మొల్లల బంతీ చేమంతుల
శ్రీ పారి జాతాల తులసీదళాల
రంగూగులాబీల రంజైన మందార ||మాల||

చందన విబూది చర్చల నింపొంది
కుంకుమరేఖలు కుదురుగ శోభిల్ల
పడిపూజ సమయాన పరవశమావేళ ||మాల||

చిందులు వేస్తూ భజనలు చేస్తూ
కన్నుల వీనుల విందులు చేసే
కన్నెసాముల కంఠములందు ||మాల||

8

శరణం శరణం స్వామి అయ్యప్పా - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
ఓశబరి శాస్తా ఓధర్మ శాస్తా "
ఐదుకొండల కవల ఆనందమూర్తి "
శబరిగిరింద్రాన నెలకొన్నవాడా "
పులివాహనారూఢ పుణ్యాలరేడా "
కలికాల వరదుడా కరుణాలవాలా "
పంబానదీ తీర పావనావాసా "
హరిహరా చైతన్య అద్వైతమూర్తి "
విఘ్నేశ షణ్ముఖుల అనుగు సోదరుడా "
శరణన్న వారిని కాపాడు దేవా "

అయ్యప్ప చరితంబు అత్యద్భు తంబు - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
హరిహరుల తనయుడె వధియింపగలడు "
మరియెవ్వరును కూడా మడియింప లేరు "
బ్రహ్మదేవుని చేతవరములేపొంది "
లోకాల హింసించే రాకాసి మహిషి "
అమృతం పంచుటకు ఆవిష్ణు మూర్తి "
విశ్వమోహిని గాను అవతరించేడు "
విశ్వమోహిని గాంచి విశ్వేశ్వరుండు "
భావాజాని లీలలో భాసిల్లుగాను "
మణి కంఠు డుదయించి మహిత తేజముతో "

కేరళా భూమిలో పందళా రాజ్యం - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
భోగభాగ్యాలకు పేరు గాంచింది "
పాండ్య రాజేశ్వరుడు వేటకు బోవ "
పంబా నదీ తీర ప్రాంగణము నందు "
కంఠమున మణి జనీత కనక కాంతులతో "
పసిబాలుడే దొరికె ఆ పాండ్యరాణి "
దైవదత్తంబనుచు తనబాబుగాను "
అల్లారు ముద్దుగ సాకె ఆ రాణి "

ధర్మశాస్త్ర ధరణి అవతరించాడో - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
దివ్య తేజోమయుడు దిగివచ్చాడో "
ఆటలా పాటలా మేటియై పెరిగి "
గురుకులంబునకు ఏగె విద్య నేర్వంగ "
వేదాలు శస్త్రాలు సకల విద్యలును "
తృటిలోన నేర్చిన పటిమనూ చూచి "

గురువబ్బురము నొంది గుర్తించెనతని జ్యోతి స్వరూపా శరణం అయ్యపా
నరజన్మ మెత్తిన దైవరాయునిగ "
మూగవాడైనట్టి గురుకుమారునికి "
వాగ్దాటి నిచ్చేడు గురుదక్షిణముగ "

శత్రరాజూల నుండి ముష్కరుల నుండి - జ్యోతి స్వరూపా శరణంఅయ్యప్పా
బందిపోటుల నుండి పాండ్యరాజ్యమును "
రక్షింప సమకట్టి యుద్ధాలు చేసి "
వీరాది వీరుడై వెలుగొంది నాడు "
వావరును ఓడించి జ్ఞానోదయంబు "
కలిగించగా అతడు కాళ్లపైబడెను "
మతసామరస్యయ్యము బోదించినాడు "
మానవులు ఒక్కటని మహినిరూపించె "

మణి కంఠనకు కలిగె అనుజా దొక్కరుడు-జ్యోతి స్వరూపాశరణంఅయ్యప్పా
అతనినే రాజుగ చేయవలెనంచు "
మంత్రులు పన్నేరు పన్నాగమొకటి "
తల్లి పేరిందేవి తలనొప్పి బాధ "
ప్రాణాంతకముగ పరిణమించింది "
వైద్యు లెవ్వరు ఏమి చేయంగ లేక "
పులిపాలె మందని నిర్ణయించారు "
పులిపాలు తెచ్చుటకు పోవనెవ్వరికి "
గుండె ధైర్యము లేక వెను కాడిరపుడు "

పులిపాలు తెచ్చుటకు మణి కంఠుడపుడు - జ్యోతి స్వరూపా శరణంఅయ్యప్పా
తండ్రి వారించినను బయులుదేరి "
దారి బత్తెము కింద తనయు నకురాజు "

యిరుముడిని తలపైన ఇంపుగా పెట్టి "జ్యోతి స్వరూపా శరణం అయప్పా
తల్లినీ రక్షింప కదుదీక్షతోడ "
కారడవిలోనికి తాప్రవేశించె "
కామక్రోధంబులు మదమత్సరములు "
లోభాల మోహంబు రూపొందునట్టి "
మహిషి విజృంబింప అయ్యప్ప స్వామి "
మర్దింప దేతలు హార్లంబు నొందె "
కారణజన్ముడై గణనకెక్కాడు "

ఇంతద్రాది దేవతలు వ్యాఘ్రరూపమున - జ్యోతి స్వరూపా శరణంఅయ్యప్పా
తనతోడ ఏ తెర పులివాహనుడై "
పురవేగంబుగ పౌరులెల్లరును "
ఆశ్చర్యచకితులై భయభ్రాంతులైరి "
వ్యాఘ్రవాహనుడైన నందనుని చూచి "
అవతారపురుషుడని కొనియాడినాడు "
తల్లిశాంతింపగ తొలగె ఆపులులు "
రాజాదిర జావై రాజ్యమేలమని "
తండ్రిప్రార్థించినను వద్దని చెప్పి "
భక్తులను పాలించి భువిని కాపాడా "
తనజన్మ ధ్యేయమని అందరికి చెప్పి "

పెంచినా ప్రేమతో సుతుని ఎడబాటు - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
తాళజాలకపోయె ఆపాండ్యరాజు "
నవరత్న ఖచితమౌఆభరణరాశి "
అయ్యప్ప స్వామికి అలంకారముగ "
దరియింపజేయుటె తండ్రి అభిలాష "
మకరసంక్రాంతిలో అనగలు తెచ్చి "

తనకలంకారమూచేయమన్నడు - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
అంతటా ఆస్వామి ఒక భాణమేసి "
అదిశబరి గిరిపైన హత్తుకొని నాటె "
అటనోక దేవళము నిర్మంచమనెను "

అదేవళము ముందు పద్దెంది మెట్లు-జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
పరమపదసోపాన పంక్తి వలె నొప్పె "
అష్టాదశాసంఖ్య అతి మహిము కలది "
కామ క్రోధాలోభమోహ ద్వేషంబు "
మాత్సర్యమదఈర్ష్యవరసెమ్ది మెట్లు "
ఆకాశ జలఅగ్ని పృథ్విపాయువులు "
పంచభూతాలనెడి ఐదుమెట్ల మరె "
సత్యము తమరజో ఇవి మూడు మెట్లు "
విద్యా అవిద్యలతో పద్దెంది మెట్లు

తలమీది యిరుముడితో నీమెట్లుఎక్కి - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
సన్నిదిని చేరి శరణువేడగ "
జన్మయెపలించిచరితార్థమౌను "
మాలికాపురదేవిపెండ్లాడదలచి "
మణికంఠస్వామిని మునవు కోరింది "
కొండెక్కిదర్శంచు కోటిభక్తులలో "
కన్నస్వామొకడైన కనరానిరోజా "
పరిణయంబాడగ బాసచేసాడు "
కన్నెస్వామి రాని తరుణమే లేదు "
స్వామి నిలచెను నిత్యబ్రహ్మచారిగను

హరుడయ్య. హరియప్ప ఒదేవానికు - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
అయ్యప్ప వయ్యావు అత్యద్భుతముగ జ్యోతి స్వరూపా శరణం అయ్యపా

నీ దీక్ష పట్టిన నిఖిలజనములకు - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
శనిపీడలేదయ్య శాస్త్రోక్తమునగను "
నీ దీక్షయె రక్ష కలివాసులకును "
మనసులో మాటలో చేతలో మార్పు "
సత్యధర్మ ప్రేమ సహన శీలముతో "
సన్మార్గమున నడుపు సకల భక్తులకును "

దివ్య సుందరమైన నీ విగ్రహమును - జ్యోతి స్వరూపా శరణం అయ్యప్పా
మకరసంక్రాంతిలో జ్యోతి దర్శనము "
భాగ్యవశమున కాంచి ధన్యులైనాము "
తెలియకచేసినను తెలిసిచేసినను "
దోషాలు మన్నించి కాపాడవయ్యా "
హరిహరానుత రత్న ఆనంద చిత్త "
అయ్యన్ అయ్యప్ప స్వామియెశరణం "
శరణం శరణం శరణం మయ్యప్పా "

9

రామకృష్ణ ప్రభువే స్వామీ అయ్యప్పా
జగధీశ్వర హరి యే స్వామీ అయ్యప్పా
ఏసూపితా ప్రభువే స్వామీ అయ్యప్పా
అల్లాఈ శ్వరుడే అల్లా హో అక్బర్
గణపతి సోదరుడే స్వామి అయ్యప్పా
షణ్ముఖ సోదరుడే స్వామీ అయ్యప్పా

10

హరిఓం హరఓం హరిఓం హరఓం
హరిహరనందన అయ్యప్పా
ఆపద్బాంధవ అయ్యప్పా

హరిఓం హరఓం హరిఓం హరఓం
హరమాత్మా ఓ మణికంఠా
మహిషి మర్దన మహాశయా
శరణమయా ఓ శబరీశ
శరవణ సోదర అయ్యప్పా
హరిఓం హరఓం హరిఓం హరఓం

11

అయ్యప్ప ఊగంగ ఉయ్యాల ఓలి
బ్రహ్మాండమే ఊగె ఇయ్యాలా
ఉయ్యాలా జంపాలా
ఉయ్యాలా జంపాలా ||అయ్యప్ప||

పంబా నదిలోన పావన తరంగాల
డోలలో వూగేవు ఆనాడు-
భక్త హృదయాల్లో ఊగేవు ఈనాడు
ఉయ్యాల జంపాలా
ఉయ్యాల జంపాలా ||అయ్యప్ప||

అల్లారు ముద్దుగా ఆపందళారాణి
జోల పాడిందయ్య ఆనాడూ
నీకు లాలి పాడేమయ్య ఈనాడు
మేము లాలి పాడేమయ్య ఈనాడు
ఉయ్యాల జంపాలా
ఉయ్యాల జంపాలా ||అయ్యప్ప||

ఉత్తరా నక్షత్ర జాతకుడవై నీవు
పుడమి వెలసితివయ్య ఆనాడు
నీ జన్మదిన సంరంభ మీనాడూ
ఉయ్యాలా జంపాలా
ఉయ్యాలా జంపాలా ||అయ్యప్ప||

12

శ్రీ శివహరి బాలా నీరాజనం
శబరీగిరి వాసా నీరాజనం
మణి కంఠ స్వామి నీరాజనం
అయ్యప్పస్వామి నీరాజనం
భక్త జనలోలా నీరాజనం
భవపాశనాశ నీరాజనం
కరుణాలవాల నీరాజనం
అయ్యప్ప స్వామి నీరాజనం
సమధర్మ శాస్త్రా నీరాజనం
అభయ ప్రదాతా నీరాజనం
సర్వాంతర్యామి నీరాజనం
అయ్యప్ప స్వామి నీరాజనం
రాజాధి రాజా నీరాజనం
రాజ కుమారా నీరాజనం
విల్లాది వీరా నీరాజనం
వీర మణికంఠా నీరాజనం
కాంతిమల వాసా నీరాజనం

పొన్నంబలవాసా నీరాజనం
కార్ముక స్వామి నీరాజనం
కలియుగ వరదా నీరాజనం
జ్యోతి స్వరూపా నీరాజనం
అయ్యప్ప స్వామి నీరాజనం

కొన్ని సాంప్రదాయ భజనలు

1

వేల్ వేల్ వేలయ్య కందమురుగా
మా కోర్కెలన్ని తీర్చవయ్య కందమురుగా ||వేల్||

పచ్చనెమలి వాహనుడా కందమురుగా
నీకు పాలకావిడి తెచ్చామయ్య కందమురుగా ||వేల్||

పళనిమలై కొండమీద కందమురుగా
దండాయుధ పాణిగా నిలిచేవయ్యా ||వేల్||

గణపతికి అనుజుడవె కందమురుగా
అయ్యప్పకి అన్నయ్యవు కందమురుగా ||వేల్||

పార్వతీ పుత్రుడవె కందమురుగా
నీ భక్తులను బ్రోవుమయ్య కందమురుగా ||వేల్||

కార్తికేయ నామధేయ కందమురుగా
మా కన్నులందు నిలిచావయ కందమురుగా ||వేల్||

స్వామిమల కొండమీద కందమురుగా
బాలసుబ్రహ్మణ్యుడవే కందమురుగా ||వేల్||

వల్లిమనసు దోచావయ్య కందమురుగా
మా దేవసేనాపతివే కందమురుగా ||వేల్||

2

సత్యము జ్యోతిగ వెలుగునయా నిత్యము దానిని చూడుమయా
పరుగునమీరు రారయ్య
శబరి గిరికి పోదాము స్వామి ||సత్యము||

హరిహరమానస సుతుడైనా సురల మొరలను ఆలించి
ధరణిలో తాను జన్మించె
పదునాల్గేండ్లు నివసించె స్వామి ||సత్యము||

ఘోరాటవిలో బాలునిగా సర్పము నీడలో పవళింప
వేటకు వచ్చిన రాజానకు
పసిబాలునిగ కనిపింప స్వామి ||సత్యము||

మణికంఠా అను నామముతో
పెంచిరి రాజులు మురిసెముగా
స్వామి మహిమతో రాజానకు
కలిగెను సుతుడు మరియొకడు స్వామి ||సత్యము||

గురువాసములో చదివింప
గురువుల పుత్రుని దీవింప

మాటలురాని బాలునకు
మాటలు నిచ్చెను మహిమలతో స్వామి ||సత్యము||

మాతాపితలను సేవించి
మహిషిని తాను వధియించి
శబరిగిరిలో వెలిసెనుగా
మనలను ధన్యులు చేయుటకు స్వామి ||సత్యము||

అయ్యప్ప అను నామముతో
శిలరూపాన తానున్న
జ్యోతిస్వరూప మహిమలతో
భక్తుల కోర్కెలు తీర్చునయా స్వామి ||సత్యము||

మార్గశిరాన మొదలెట్టి నలభైదినముల దీక్షతో
శరణని స్వామి భజనలు చేయుచు
ఇరుముడి కట్టి పయనిస్తాం స్వామి ||సత్యము||

భోగికి ముందు చేరాలి మకరజ్యోతిని చూడాలి
చాలుచాలు మనకింక
వలదు వలదు ఇకజన్మం స్వామి ||సత్యము||

మకర సంక్రాంతి దినమునను
సాయంసమయ వేళల్లో సర్వంవదలిన సత్పురుషులకు
జ్యోతి దర్శనం ఇచ్చునయా స్వామి ||సత్యము||

పాలాభిషేకం స్వామికే నెయ్యాభిషేకం స్వామికే
తేనాభిషేకం స్వామికే పూలాభిషేకం స్వామికే స్వామి ||సత్యము||

కర్పూరహారతి తనకెంతో పానకమంటే మరిఎంతో
శరణన్న పదము ఎంతెంతో
ఇష్టం ఇష్టం స్వామికిస్వామి ||సత్యము||

హరివర ఆసనం స్వామికే సుందరరూపం స్వామిది
కనులా పండుగ మనదేలే
జన్మతరించుట మనకేలే స్వామి ||సత్యము||

శరణం శరణం అయ్యప్పా శరణం శరణం శరణమయా
శరణం శరణం మాస్వామీ
నీ దరికే చేర్చుకో మా స్వామి స్వామి ||సత్యము||

3

విల్లాలి విల్లాలి విల్లాలి విల్లాలి విల్లాలి వీరనే వీరమణి కంఠనే
స్వామియే అయ్యప్పో అయ్యప్పో స్వామియే

ఎరుమేలి చేరినాము పేట ఆట ఆడినాము
వావరుని చూసినాము వందనము చేసినాము ||విల్లాలి||

మణికంఠులతో మేము పెద్దదారిని నడిచినాము
పాదయాత్రప్రారంభం శరణుఘోష ఆరంభం ||విల్లాలి||

అక్కడక్కడాగినాము అళుదాకు చేరినాము
కఠినకఠిన బాటనే కరిమల చేరినాము ||విల్లాలి||

నీ సన్నిధి చేరాలని నియమముతో ఎక్కినాము
నీరూపం చూడాలని నీనామం పలకాలని ||విల్లాలి||

పలునీష్టలు ఉండిమేము పద్దెనిమిది మెట్లెక్కినాము
మరోధ్యాస లేదయ్యా పరమాత్మ నీవయ్యా ||విల్లాలి||

4

రామ రామ రామ అయ్యప్పా
రామ రామ రామ అయ్యప్పా

తూర్పుదేశం వెళ్దాము తమ్మిపూలు తెద్దాము
తెచ్చి అయ్యప్పకిద్దాము అయ్యప్ప భజనలు చేద్దాము ||రామ ||

పడమరదేశం వెళ్దాము పండ్లు ఫలములు తెద్దాము
తెచ్చి అయ్యప్పకిద్దాము అయ్యప్ప భజనలు చేద్దాము ||రామ ||

ఉత్తరదేశం వెళ్దాము తమ్మిపూలు తెద్దాము
తెచ్చి అయ్యప్పకిద్దాము అయ్యప్ప భజనలు చేద్దాము ||రామ||

దక్షిణదేశం వెళ్దాము తామరపూలు తెద్దాము
తెచ్చి అయ్యప్పకిద్దాము అయ్యప్పభజనలు చేద్దాము ||రామ||

కేరళ రాష్ట్రము వెళ్దామ అయ్యప్ప స్వామిని చూద్దాము
నెయ్యభిషేకం చేద్దాము కర్పూరహారతులిద్దాము ||రామ||

5

శాస్తా సన్నిధిలో అభిషేకం
ధర్మశాస్తా సన్నిధిలో అభిషేకం ||శాస్తా||

ఆవుపాలు తెచ్చేమయ్య అయ్యప్ప
నీకు పాలాభిషేకమయ్య అయ్యప్ప ||శాస్తా||

పుట్టతేనెతెచ్చేము అయ్యప్ప
నీకు తేనాభిషేకమయ్య అయ్యప్ప ||శాస్తా||

మంచిగంధం తెచ్చేము అయ్యప్ప
నీకుగంధాభిషేకమయ్య అయ్యప్ప ||శాస్తా||

విబూది తెచ్చేము అయ్యప్ప
నీకు విబూదాభిషేకమయ్యా అయ్యాప్ప ||శాస్తా||

పన్నీరు తెచ్చేము అయ్యప్ప
నీకు పన్నీరాభిషేకం అయ్యప్ప ||శాస్తా||

ఆవునెయ్యి తెచ్చేము అయ్యప్ప
నీకు నెయ్యాభిషేకమయ్య అయ్యప్ప ||శాస్తా||

6

ఆదిశేషా అనంతశయనా శ్రీనివాస శ్రీవెంకటేశా ||ఆది ||

రఘుకులతిలకా - రఘురామచంద్రా
సీతాపతే శ్రీరామచంద్రా ||ఆది||

యదుకుల భూషణ యశోదనందన
రాధాపతే గోపాలకృష్ణా ||ఆది||

పన్నగభూషణ కైలాసవాసా
గౌరిపతే శివశంభో శంకర ||ఆది||

పన్‌పులివాహన విల్లాడివీరా
శబరిగిరీశ్వర శ్రీధర్మశాస్తా ||ఆది||

వానరవీరా వాయుకుమారా
అతిబలవంతా జైవీరహనుమా ||ఆది||

వెంకటేశ వెంకటేశ వెంకటేశ పాహిమాం
శ్రీనివాస శ్రీనివాస శ్రీనివాస రక్షమాం
వెంకటేశ పాహిమాం \ శ్రీనివాస రక్షమాం
శ్రీనివాస రక్షమాం \ వెంకటేశ పాహిమాం ||ఆది||

7

భగవాన్ శరణం భగవతి శరణం
శరణం శరణం అయ్యప్ప
భగవతి శరణం భగవాన్ శరణం శరణం శరణం అయ్యప్ప
భగవానె భగవతియె భగవతియె భగవానె
దేవియే దేవనే దేవనే దేవియే ||భగవాన్||
నలుబది దినములు దీక్షతో నిన్ను
సేవించెదము అయ్యప్ప
పగలురేయి నీనామమే
స్మరించెదము అయ్యప్ప ||భగవాన్||

కరిమలవాసా పాప వినాశా
స్వామి శరణం అయ్యప్ప
కరుణతో మమ్ము కావుముస్వామి
స్వామిశరణం అయ్యప్ప ||భగవాన్||

నెయ్యాభిషేకం నీకయ్యా
నీదివ్యదర్శనం మాకయ్యా
కర్పూరదీపం నీకయ్యా
నీ ఆశీర్వాదం మాకయ్యా ||భగవాన్||

మోహినిపుత్ర అయ్యప్ప
మోహనరూపా అయ్యప్ప
గణపతి సోదర అయ్యప్ప
గర్జిత వాహన అయ్యప్ప ||భగవాన్||

మహిషి సంహారమదగజవాహన
శరణం శరణం అయ్యప్ప
సుగుణవిలాసా సుందర రూపా
శరణం శరణం అయ్యప్ప ||భగవాన్||

శరంగుత్తి ప్రియనే అయ్యప్ప
శబరి గిరీశా అయ్యప్ప
అయిదు కొండాలా అయ్యప్ప
స్వామిశరణం అయ్యప్ప ||భగవాన్||

జ్యోతిని చూపుము అయ్యప్ప
జ్ఞానము నిమ్ము అయ్యప్ప

మకరజ్యోతికి అయ్యప్ప
మార్గము చూపుము అయ్యప్ప
మండలపూజకు అయ్యప్ప
మార్గము చూపుము అయ్యప్ప ||భగవాన్||

8

అదిగదిగో శబరిమలా అయ్యప్ప స్వామి ఉన్నమలా
అదిగదిగో పళనిమలా అయ్యప్ప సోదరుడు ఉన్నమలా
శరణమయ్యప్ప శరణమయ్యప్ప శరణమయ్యప్పా స్వామియే

ఈశ్వరనిలయం కేశవనిలయం కలసివున్నది శబరిమలా
శరణమయ్యప్ప శరణమయ్యప్ప శరణమయ్యప్పా స్వామియే
||అదిగదిగో||

వైకుంఠము కైలాసము కలసివున్నది శబరిమలా
శరణమయ్యప్ప శరణమయ్యప్ప శరణమయ్యప్పా స్వామియే
||అదిగదిగో||

అదిగదిగో పంపానది దక్షిణభారత గంగానది
శరణమయ్యప్ప శరణమయ్యప్ప శరణమయ్యప్పా స్వామియే

9

ఆత్మనిశ్చలమైతే పరమాత్మ నిశ్చలమౌను
పరమాత్మ నిశ్చలమైతే నీ ఆత్మ నిశ్చలమౌను || ఆత్మ||

పూలకు రంగులు వుంటాయి గాని
పూజకు రంగులు వుంటాయా

పూలవంటిదే నీ ఆత్మ
పూజవంటిదే పరమాత్మ ॥ ఆత్మ॥

ఏటికి వంపులువుంటాయిగాని నీటికి వంపులు వుంటాయా
ఏటివంటిదేనీఆత్మ నీటివంటిదే పరమాత్మ ॥ ఆత్మ॥

కట్టెకు వంకరలుంటాయిగాని నిప్పుకు వంకరలుంటాయి
కట్టివంటిదే నీఆత్మ నిప్పువంటిదే పరమాత్మ ॥ఆత్మ॥

10
భూతనాథస్తుతి

లోకవీరం మహాపూజ్యం సర్వరక్షాకరం విభుమ్
పార్వతీ హృదయానందం శాస్తారం ప్రణమామ్యహం
॥ శ్రీస్వామియే శరణం అయ్యప్పా ॥

విప్రపూజ్యం విశ్వవంద్యం విష్ణుంశంభు ప్రియంసుతం
క్షిప్ర ప్రసాదనిరతమ్ శాస్తారం ప్రణమామ్యహం
॥ శ్రీస్వామియే శరణం అయ్యప్పా ॥

మత్తమాతాంగ గమనమ్ కారుణ్యామృత పూరితం
సర్వవిఘ్నహరం దేవం శాస్తారం ప్రణమామ్యహం
॥ శ్రీస్వామియే శరణం అయ్యప్పా ॥

అస్మత్ కులేశ్వరం దేవమ్ అస్మత్ చ్ఛత్రువినాశనం
అస్మదిష్టప్రదాతారం శాస్తారం ప్రణమామ్యహం
॥ శ్రీస్వామియే శరణం అయ్యప్పా ॥

పాండ్యేశవంశతిలకం కేరళీ కేళీవిగ్రహం
ఆర్తత్రాణపరందేవం శాస్తారం ప్రణమామ్యహం
॥ శ్రీస్వామియే శరణం అయ్యప్పా ॥

శ్రీ అయ్యప్పస్వామి శరణు ఘోష

1. స్వామియే శరణమయ్యప్ప
2. హరిహరసుతనే శరణమయ్యప్ప
3. ఆపద్బాంధవనే శరణమయ్యప్ప
4. అనాథరక్షకనే శరణమయ్యప్ప
5. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకనే శరణమయ్యప్ప
6. అన్నదానప్రభువే శరణమయ్యప్ప
7. అయ్యప్పనే శరణమయ్యప్ప
8. ఆరియంగావు అయ్యవే శరణమయ్యప్ప
9. అచ్చన్‌కోవిల్ అరసే శరణమయ్యప్ప
10. కుళత్తుపుళై బాలకనే శరణమయ్యప్ప
11. వావర్ స్వామియే శరణమయ్యప్ప
12. ఎరుమేలిశాస్తావే శరణమయ్యప్ప
13. కన్నిమూలమహాగణపతియే శరణమయ్యప్ప
14. నాగరాజవే శరణమయ్యప్ప
15. మాలికాపురత్తదు. లోకదేవి మాతవే శరణమయ్యప్ప
16. కరుప్పస్వామియే శరణమయ్యప్ప
17. సేవిప్పరన్ కానందమూర్తియే శరణమయ్యప్ప

18. కాశీవాసియే శరణమయ్యప్ప
19. హరిద్వార్ నివాసియే శరణమయ్యప్ప
20. శ్రీరంగపట్టణవాసియే శరణమయ్యప్ప
21. కరుప్పత్తూర్‌వాసియే శరణమయ్యప్ప
22. గోల్లపూడిధర్మస్త్రాయే శరణమయ్యప్ప
23. సద్గురునాధనే శరణమయ్యప్ప
24. విల్లాళివీరనే శరణమయ్యప్ప
25. వీరమణికంఠనే శరణమయ్యప్ప
26. ధర్మ శాస్త్రావే శరణమయ్యప్ప
27. శరణుఘోషప్రియనే శరణమయ్యప్ప
28. కాంతమలై వాసనే శరణమయ్యప్ప
29. పొన్నంబల వాసినే శరణమయ్యప్ప
30. పంబాశిశువే శరణమయ్యప్ప
31. పందళరాజ కుమారనే శరణమయ్యప్ప
32. వావరిన్‌తోడనే శరణమయ్యప్ప
33. మోహినీసుతనే శరణమయ్యప్ప
34. కణ్‌కండదైవమే శరణమయ్యప్ప
35. కలియుగవరదనేశరణమయ్యప్ప
36. సర్వరోగనివారణ ధన్వంతరమూర్తయే శరణమయ్యప్ప
37. మహిషిమార్దననే శరణమయ్యప్ప
38. పూర్ణపుష్కల నాధనే శరణమయ్యప్ప
39. ఎన్‌పులివాహననేశరణమయ్యప్ప
40. భక్తవత్సలనే శరణమయ్యప్ప
41. భూలోకనాధనే శరణమయ్యప్ప

42. అయిందుమలై వాసనే శరణమయ్యప్ప
43. శబరిగిరీశనే శరణమయ్యప్ప
44. యిరుముడిప్రియనే శరణమయ్యప్ప
45. అభిషేకప్రియనే శరణమయ్యప్ప
46. వేదప్పొరుళే శరణమయ్యప్ప
47. నిత్యబ్రహ్మచారిణే శరణమయ్యప్ప
48. సర్వమంగళదాయకనే శరణమయ్యప్ప
49. వీరాధివీరనే శరణమయ్యప్ప
50. ఓంకారపొరుళే శరణమయ్యప్ప
51. ఆనందరూపనే శరణమయ్యప్ప
52. భక్తచిత్తాదివాసనే శరణమయ్యప్ప
53. ఆశ్రితవత్సలనే శరణమయ్యప్ప
54. భూతగణాధిపతయే శరణమయ్యప్ప
55. శక్తిరూపనే శరణమయ్యప్ప
56. శాంతమూర్తయే శరణమయ్యప్ప
57. పదునెట్టాంబడికి అధిపతియే శరణమయ్యప్ప
58. మహిషిమర్దననే శరణమయ్యప్ప
59. ఋషికుల రక్షకనే శరణమయ్యప్ప
60. వేదప్రియనే శరణమయ్యప్ప
61. ఉత్తరానక్షత్రజాతకనే శరణమయ్యప్ప
62. తపోధననే శరణమయ్యప్ప
63. యంగళ్‌కులదైవమే శరణమయ్యప్ప
64. జగన్మోహననే శరణమయ్యప్ప
65. మోహనరూపనే శరణమయ్యప్ప

66. మాధవసుతనే శరణమయ్యప్ప
67. యదుకులవీరనే శరణమయ్యప్ప
68. మామలైవాసనే శరణమయ్యప్ప
69. షణ్ముఖసోదరనే శరణమయ్యప్ప
70. వేదాంతరూపనే శరణమయ్యప్ప
71. శంకరసుతనే శరణమయ్యప్ప
72. శత్రుసంహారనే శరణమయ్యప్ప
73. సద్గుణమూర్తియే శరణమయ్యప్ప
74. పరాశక్తియే శరణమయ్యప్ప
75. పరాత్పరనే శరణమయ్యప్ప
76. పరంజ్యోతియే శరణమయ్యప్ప
77. హోలామప్రియనే శరణమయ్యప్ప
78. గణపతిసోదరనే శరణమయ్యప్ప
79. కాట్టాళవిషరారమ్ శరణమయ్యప్ప
80. విష్ణుసుతనే శరణమయ్యప్ప
81. సకలకళావల్లభనే శరణమయ్యప్ప
82. లోకరక్షకనే శరణమయ్యప్ప
83. అమితగుణాకరనే శరణమయ్యప్ప
84. అలంకారప్రియనే శరణమయ్యప్ప
85. కన్నిమారైకాప్పవనే శరణమయ్యప్ప
86. భువనేశ్వరనే శరణమయ్యప్ప
87. మాతాపితగురు దైవమే శరణమయ్యప్ప
88. స్వామియన్ పుంగావనమ్ శరణమయ్యప్ప
89. అళుదామేడే శరణమయ్యప్ప

90. అళుదానదియే శరణమయ్యప్ప
91. కల్లిడంకుండ్రే శరణమయ్యప్ప
92. కరిమలై ఎరక్కమే శరణమయ్యప్ప
93. కరిమలై ఏట్రమేశరణమయ్యప్ప
94. పెరియాన పట్టమే శరణమయ్యప్ప
95. చెరియాన పట్టమే శరణమయ్యప్ప
96. పంబానదియే శరణమయ్యప్ప
97. పంబయిల్ విళక్కె శరణమయ్యప్ప
98. నీలిమలై ఏట్రమే శరణమయ్యప్ప
99. అప్పాచ్చిమేడే శరణమయ్యప్ప
100. శబరిపీఠమే శరణమయ్యప్ప
101. శరంగుత్తి ఆలే శరణమయ్యప్ప
102. భస్మకులమే శరణమయ్యప్ప
103. పదునెట్టాంబడియే శరణమయ్యప్ప
104. నెయ్యాభిషేకప్రియనే శరణమయ్యప్ప
105. కర్పూరజ్యోతియే శరణమయ్యప్ప
106. జ్యోతిస్వరూపనే శరణమయ్యప్ప
107. మకరజ్యోతియే శరణమయ్యప్ప
108. ఓం శ్రీ హరిహరసుతన్ ఆనందచిత్తన్ అయ్యన్ అయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప

కొండనెక్కేటప్పుడు చెప్పుకొనే శరణాలు

స్వామి శరణం - అయ్యప్పశరణం
అయ్యప్పశరణం - స్వామిశరణం
భగవాన్‌శరణం - భగవతిశరణం
భగవతిశరణం - భగవాన్‌శరణం
దేవన్‌శరణం - దేవీశరణం
దేవీశరణం - దేవన్‌శరణం
దేవన్‌పాదం - దేవిపాదం
స్వామిపాదం - అయ్యప్పపాదం
అయ్యప్పపాదం - స్వామిపాదం
భగవానే - భగవతియే
భగవతియే - భగవానే
ఈశ్వరనే - ఈశ్వరియే
ఈశ్వరియే - ఈశ్వరనే
దేవనే - దేవియే
దేవయే - దేవినే
శక్తనే - శక్తినే
స్వామియే - అయ్యప్పా
అయ్యప్పా - స్వామియే
పల్లికట్టు - శబరిమలక్కు
యిరుముడికట్టు - శబరిమలక్కు
శబరిమలక్కు - యిరుముడికట్టు
కల్లుముల్లు - కాలికిమెత్తై

కాలికిమెత్తై - కల్లుముల్లు
ఏందివిడయ్యా - తూక్కివిడయ్యా
తూక్కివిడయ్యా - ఏందివిడయ్యా
దేహబలందా - పాదబలందా
పాదబలందా - దేహబలందా
యార్రైకాణా - స్వామియెకాణా
సామియెకాణా - యార్రైకాణా
సామియెకండాల్ - మోక్షంకిట్టు
మోక్షంకిట్టు - సామియెకండాల్
నెయ్యభిషేకం - స్వామికె
స్వామికె - నెయ్యభిషేకం
కర్పూరదీపం - స్వామికె
స్వామికె - కర్పూరదీపం
గంధాభిషేకం - స్వామికె
స్వామికె - గంధాభిషేకం
పూలాభిషేకం - స్వామికె
స్వామికె - పూలాభిషేకం
తేనాభిషేకం - స్వామికె
స్వామికె - తేనాభిషేకం
పంచామృత అభిషేకం - స్వామికె
స్వామికె - పంచామృత అభిషేకం
స్వామి పుష్పం - అయ్యప్ప పుష్పం
అయ్యప్పపుష్పం - స్వామిపుష్పం
విల్లాదివీరనే - వీరమణికంఠనే

చందన కుంకుమ మణికంఠా
సుగంధ విభూది మణికంఠా
పాలు తేనెల మణికంఠా
అభిషేక ప్రియ మణికంఠా ||జ్యోతి||

నెయ్యి పన్నీరు మణికంఠా
సురభిళ సుమాల మణికంఠా
పంచామృతాల మణికంఠా
అభిషేకప్రియ మణికంఠా ||జ్యోతి||

శరణు ఘోష ప్రియ మణికంఠా
వేద ఘోష ప్రియ మణికంఠా
మకరజ్యోతి ప్రియ మణికంఠా
యిరుముడీ ప్రియా మణికంఠా ||జ్యోతి||

భజన లోలుడే మణికంఠా
సుజన పాలుడే మణికంఠా
భక్త వరదుడే మణికంఠా
ముక్తి దాయకుడే మణికంఠా ||జ్యోతి||

సకల రోగాలు మణికంఠా
దైహిక బాధలు మణికంఠా
సమయించుటలో మణికంఠా
ధన్వంతరివే మణికంఠా ||జ్యోతి||

జాతి మతాలు మణికంఠా
ధనికులు పేదలు మణికంఠా
కుల వర్గాలు మణికంఠా
తేడా లేదు మణికంఠా ||జ్యోతి||

నలుబది దినములు మణికంఠా
నియమ నిష్ఠలతో మణికంఠా
దీక్ష బూనితిమి మణికంఠా
పూజలు చేస్తిమి మణికంఠా ||జ్యోతి||

పడి పూజలను మణికంఠా
శరణు ఘోషతో మణికంఠా
అతి వైభవమున మణికంఠా
నిర్వహించితిమి మణికంఠా ||జ్యోతి||

అన్న దానమును మణికంఠా
జరిపి నారము మణికంఠా
యిరుముడి గైకొని మణికంఠా
యాత్ర చేశాము మణికంఠా ||జ్యోతి||

కన్నెమూల గణపతి మణికంఠా
పంబా గణపతి మణికంఠా
ఆరాధించి మణికంఠా
ముందుకు సాగేము మణికంఠా ||జ్యోతి||

పట్టబంధమున మణికంఠా
అభయ హస్తముతో మణికంఠా
వరద హస్తముతో మణికంఠా
దర్శన మిత్తువు మణికంఠా ||జ్యోతి||

భగవాన్ శరణం మణికంఠా
భగవతి శరణం మణికంఠా
దేవన్ శరణం మణికంఠా
దేవీ శరణం మణికంఠా ||జ్యోతి||

రాజాధిరాజా మణికంఠా
రాజకుమారా మణికంఠా
విల్లాది వీర మణికంఠా
వీరమణి కంఠా మణికంఠా ||జ్యోతి||

భస్మ కొలనులో మణికంఠా
భక్తితో మునిగి మణికంఠా

దత్తాత్రేయ మంగళం
శంకరీ మనోహరాయ శాశ్వతాయ మంగళం
రాజారామ మంగళం
రామకృష్ణ మంగళం
శంకరీ మనోహరాయ శాశ్వతాయ మంగళం
అయ్యప్ప మంగళం
మణికంఠ మంగళం
మంగళం మంగళం జయ మంగళం
మంగళం మంగళం శుభ మంగళం

హరివరాసనం

హరివరాసనం విశ్వమోహనం
హరిత దీశ్వరం ఆరాధ్యపాదుకం
హరివివర్దనం నిత్యనర్తనం
హరిహరాత్మజం దేవమాశ్రయే
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్పా
శరణకీర్తనం శక్తమానసం
భరణలోలుకం నర్తనాలసం
అరుణభాసురం భూతనాయకం
హరిహరాత్మజం దేవమాశ్రయే
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్పా
కలమృదుస్మితం సుందరాననం
కలభకోమలం గాత్రమోహనం

కలభకేసరి వాజివాహనం
హరిహరాత్మజం దేవమాశ్రయే
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్పా
శ్రితజనప్రియం చింతతప్రదం
శ్రుతి విభూషణం సాధు జీవనం
శ్రుతి మనోహరం గీతలాలసం
హరిహరాత్మజం దేవమాశ్రయే
శరణమయ్యాప్పా స్వామి శరణమయ్యప్పా

క్షమాపణ

మనసా, వాచా, జ్ఞానములో, అజ్ఞానములో తెలిసీ తెలియక మేము చేసిన సకల తప్పులను దయతో క్షమించి మమ్ము మన్నించి కాపాడును. సత్యమగు అష్టాదశ సోపానములపై వెలసి, కాశీ, రామేశ్వర, పాండ్య, మళయాళ దేశములను ఏకచ్ఛత్రాధిపత్యమగా పరిపాలించు ఓమ్ శ్రీ హరిహరసుతుడు, ఆనందచిత్తుజా యైన శబరిగిరి అయ్యప్పస్వామి వారి చరణారవిందములకు మా శరణములు ఓమ్ స్వామియే శరణమయ్యప్ప!

జ్యోతిస్వరూపా అయ్యప్పా

"మకరజ్యోతి" (రిజిస్టర్డ్)

సాంస్కృతిక భక్తి సంస్థ

విజ్ఞప్తి

మహాశయులారా!

ఈ క్రింది మహదాశయములతో పై సంస్థను జనవరి 14-1-1991తేదిన నెలకొల్పినాము.

1. అయ్యప్ప భక్తితత్త్వాన్ని విశ్వమంతా వ్యాపింపజేయటం
2. సర్వేసర్వత్రా మానవత్వపు విలువలను పెంపొందింపజేయటం
3. కళారాధన, కళాపోషణ ద్వారా. మనోవికాసం కలిగించటం
4. భవబంధాలనుండి మానవుణ్ణి భక్తి-ముక్తి మార్గాలవైపు నడిపించటం
5. పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి లోకంలో వ్యాపింపజేయటం
6. నేటి దేశకాలమాన దుస్థితి నుంచి మానవాళిని విశ్వశాంతికి విశ్వశ్రేయస్సుకి భక్తిమార్గం ద్వారా పురోగమింపజెయటం
7. సర్వమానవ సర్వతోముఖాభివృద్ధికి, లోకకల్యాణానికి భక్తియే శరణం. కాబట్టి భక్తిని ప్రచారం చేయటం
8. భక్తికి దీక్ష అత్యవసరం. అయ్యప్ప దీక్షయే అందరికి సక్రమ శిక్షణ ఈ ఉదాత్తాశయాల కార్యసాధనకు భవిభారత యువతను ఉత్తేజ పరచటం.
9. నిరక్షరాస్యత, దారిద్ర్య నిర్మూలనానికి బాటలు వేయటం
10. మండల దీక్షలోనే కాకుండా ఆ దీక్షలోని అంకితభవం, క్రమశిక్షణ, ఏకాగ్రత, భూతదయ, సర్వమానవ సమైక్యతాభావం, సౌభ్రాతృత్వం జీవితమంతా ప్రసరింపజేయటం.

గమనిక :- మకరజ్యోతి భజన బృందం కావలసిన వారు సంప్రదిచగలరు.

మీ అమూల్యమైన అదరాభిమానాలు భూరి విరాళాల ద్వారా అందించి ఈ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడుదురుగాక!

హితవరులు
పద్మశ్రీ డా.కె.జె. ఏసుదాసు
సహజనటి శ్రీమతి జయసుధానితిన్‌కపూర్

నిడదవోలు సర్వేశ్వరరావు
అధ్యక్షుడు

" మకరజ్యోతి " 3.4.514/7, బర్కతపుర, హైదరాబాదు - 500 027

మణికంఠస్తవము

జ్యోతి స్వరూపా మణికంఠా
అయ్యప్ప దేవర మణికంఠా
శివహరిబాల మణికంఠా
శబరీవాసా మణికంఠా ||జ్యోతి||

గణపతి సోదర మణికంఠా
షణ్ముఖ సోదర మణికంఠా
వావరు మిత్ర మణికంఠా
యోగీశ్వరాయ మణికంఠా ||జ్యోతి||

ఆపద్బాంధవ మణికంఠా
అనాథ రక్షక మణికంఠా
అన్నదాన ప్రభువ మణికంఠా
ఆశ్రిత వత్సల మణికంఠా ||జ్యోతి||

కలియుగ వరదా మణికంఠా
కాశీవాసి మణి కంఠా
సద్గురు నాథ మణికంఠా
వ్యాఘ్రవాహన మణికంఠా ||జ్యోతి||

పంబా శిశువే మణికంఠా
పాపవినాశ మణికంఠా
పావన చరిత మణికంఠా
పాప విదూర మణికంఠా ||జ్యోతి||

ఆనంద రూపా మణికంఠా
భూత నాయక మణికంఠా
భక్త వత్సల మణికంఠా
శక్తి రూపమే మణికంఠా ||జ్యోతి||

చందన కుంకుమ మణికంఠా
సుగంధ విభూది మణికంఠా
పాలు తేనెల మణికంఠా
అభిషేక ప్రియ మణికంఠా ||జ్యోతి||

నెయ్యి పన్నీరు మణికంఠా
సురభిళ సుమాల మణికంఠా
పంచామృతాల మణికంఠా
అభిషేకప్రియ మణికంఠా ||జ్యోతి||

శరణు ఘోష ప్రియ మణికంఠా
వేద ఘోష ప్రియ మణికంఠా
మకరజ్యోతి ప్రియ మణికంఠా
యిరుముడీ ప్రియా మణికంఠా ||జ్యోతి||

భజన లోలుడే మణికంఠా
సుజన పాలుడే మణికంఠా
భక్త వరదుడే మణికంఠా
ముక్తి దాయకుడే మణికంఠా ||జ్యోతి||

సకల రోగాలు మణికంఠా
దైహిక బాధలు మణికంఠా
సమయించుటలో మణికంఠా
ధన్వంతరివే మణికంఠా ||జ్యోతి||

జాతి మతాలు మణికంఠా
ధనికులు పేదలు మణికంఠా
కుల వర్గాలు మణికంఠా
తేడా లేదు మణికంఠా ||జ్యోతి||

నలుబది దినములు మణికంఠా
నియమ నిష్ఠలతో మణికంఠా
దీక్ష బూనితిమి మణికంఠా
పూజలు చేస్తిమి మణికంఠా ||జ్యోతి||

పడి పూజలను మణికంఠా
శరణు ఘోషతో మణికంఠా
అతి వైభవమున మణికంఠా
నిర్వహించితిమి మణికంఠా ||జ్యోతి||

అన్న దానమును మణికంఠా
జరిపి నారము మణికంఠా
యిరుముడి గైకొని మణికంఠా
యాత్ర చేశాము మణికంఠా ||జ్యోతి||

కన్నెమూల గణపతి మణికంఠా
పంబా గణపతి మణికంఠా
ఆరాధించి మణికంఠా
ముందుకు సాగేము మణికంఠా ||జ్యోతి||

పట్టబంధమున మణికంఠా
అభయ హస్తముతో మణికంఠా
వరద హస్తముతో మణికంఠా
దర్శన మిత్తువు మణికంఠా ||జ్యోతి||

భగవాన్ శరణం మణికంఠా
భగవతి శరణం మణికంఠా
దేవన్ శరణం మణికంఠా
దేవీ శరణం మణికంఠా ||జ్యోతి||

రాజాధిరాజా మణికంఠా
రాజకుమారా మణికంఠా
విల్లాది వీర మణికంఠా
వీరమణి కంఠా మణికంఠా ||జ్యోతి||

భస్మ కొలనులో మణికంఠా
భక్తితో మునిగి మణికంఠా



పద్మశ్రీ డాక్టరు కె.జె. ఏసుదాసు గారితో రచయిత
నిడదవోలు సర్వేశ్వరరావు.



రికార్డింగుకు ముందు పాటను రచయిత చెపుతూవుంటె
మళయాళ లిపిలో వ్రాసుకుంటున్న డాక్టరు కె.జె. ఏసుదాసుగారు.

విడుదల కానున్న కేసెట్లు

1. బాలాజీ ఆడియో వీడియో వారి
   'షిర్డీ సాయి భక్తి గీతాలు' వాల్యూం- 1
2. బాలాజీ ఆడియో వీడియో వారి
   'షిర్డి సాయి భక్తి గీతాలు' వాల్యూం - 2

3 బాలాజీ ఆడియో వీడియో వారి
'అష్టలక్ష్మి గీతాలు'

4. బాలాజీ ఆడియో వీడియో వారి
   'సంతోషీమాత గీతాలు'
5. బాలాజీ ఆడియో వీడియో వారి
   'హనుమాన్ గీతాలు'

6 బాలాజీ ఆడియో వీడియో వారి
'అయ్యప్ప స్వామి భక్తి గీతాలు'

7. తరంగిణి వారి
   'అయ్యప్ప భక్తి గీతాలు' సంగీతం : గంగై అమరన్
   గానం : డాక్టరు జేసుదాసు
8. తరంగిణి వారి 'అయ్యప్ప భక్తి గీతాలు'
   గానం : డాక్టరు జేసుదాసు
   సంగీతం : ఈశ్వర్

SWARANJALI

(Regd. No. 1774/92.)

44/3RT, VIJAYANAGAR COLONY, HYDERABAD - 500 457. PHONE : 227110. P.P.

ADVISORY PATTERN :

Nidadavolu Sarveshwar Rao
Gidugu Rajeswara Rao

MUSIC ADVISORS :

G. Satyanarayana
Retd. Tabla Lecturer
T.D. Vijaya Rao
B. Balakrishna

PRESIDENT :

Y. Sudarshan Reddy

VICE - PRESIDENT :

M. Jagadish Kumar
D. Jayakumara Charya

SECRETARY :

P.V. Subba Rao

JOINT - SECRETARY :

D. Subba Rayudu
N. Guru Prasad

ORGANISING SECRETARY :

P. Shambu Prasad
T. Balakameswar Rao

TREASURER :

V. Vikram Yadav

EXECUTIVE MEMBERS :

M. Vinayak Raj
C. Vinod Kumar
P. Shyam Sunder
Sadanand
Dayanand

ఆంధ్రప్రభ

శుక్రవారం 1993 జూలై 2

'స్వరాంజలి' ఆధ్వర్యంలో భక్తిగీతామృత సుధ

[ఆంధ్రప్రభ విలేఖరి]

ముషీరాబాద్, జూలై 1: వ్యాసపూర్ణిమ, గురుపూర్ణిమను పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీ శనివారం విజయనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయం, గీతాజ్ఞాన మందిర్ హాలులో సాయంత్రం ఆరు గంటలకు సాంస్కృతిక సంస్థ 'స్వరాంజలి' అధ్వర్యంలో భక్తిగీతామృత సుధ కార్యక్రమం జరుగుతుంది.

భారతీయ ప్రాచీన సంస్కృతికి అద్దం పట్టే భక్తియోగలోని సంకీర్తనల ఆలాపనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు 'స్వరాంజలి' కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. భక్తి గీతామృత సుధ కార్యక్రమానికి నాయకులు శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ పి. శంభుప్రసాద్, శ్రీ టి. బాలకామేశ్వరరావు, శ్రీ ఎం. శ్రీనివాసాచారి పాల్గొంటారని పేర్కొన్నారు. శ్రీ విక్రమ్ యాదవ్ [క్యాసియో, ఆర్గాన్], శ్రీ ఎన్. గురుప్రసాద్ [ఫ్లూట్], శ్రీ టి. బాలకామేశ్వరరావు [మాండలిన్], శ్రీ వై. సుదర్శన్‌రెడ్డి [తబలా] శ్రీ సి. వినోద్‌కుమార్ [డోల్కి] సహకారం అందిస్తారని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రభ

హైదరాబాద్ సోమవారం 1993 జూలై 5

అలరించిన 'స్వరాంజలి'

[ఆంధ్రప్రభ విలేఖరి]

ముషీరాబాద్, జూలై 4: "గురుపూర్ణిమ"ను పురస్కరించుకొని విజయనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శనివారం రాత్రి గీతా జ్ఞాన మందిర సేవా సమితి అధ్వర్యంలో "స్వరాంజలి" భక్తిసంగీత విభావరి హృద్యంగా సాగింది.

స్వరాంజలి సమర్పించిన భక్తిగీతామృత సుధ కార్యక్రమాలు వీనులవిందుగా జరిగాయి. శ్రీ పి.వి.సుబ్బారావు తొలుత "రామం భజే, నిను మరచితి గోపాలా!" అంటూ ఆలపించారు. ఎమ్.ఎస్. రామారావు 'సుందరకాండ'లోని కొన్ని గీతాలు ఆలపించి ఆహూతులను అలరింపజేశాయి. "ఏడు కొండలపైకి ఎక్కాలి". అంటూ శ్రీ పి.శంభుప్రసాద్ మధుర స్వరంలో శ్రీనివాసుని స్తుతించి "స్వామి గీతాలే పాడెదను!" "అయ్యప్పను వేడుకొని" అంజలి ఘటియింతు అంటూ శారదా మాతను స్తుతించి, మా పాపాలు తొలగించి" అంటూ అయ్యప్పను వేడుకున్నారు.

శ్రీ టి.బాల కామేశ్వరరావు తనదైన రీతి[illegible] అన్నమాచార్య గీతాలను హృద్యం[illegible] పించారు. "అదిగో, అల్లదిగో శ్రీ హరివా[illegible] ము", "కొండలలో నెలకొన్న కోనేటి రాయుడ[illegible] వాడు", "తందనానా భళా" మొదలైన భక్తి[illegible] తాలను మధురంగా ఆలపించారు. "[illegible] వెంకటాదీశ జగదీశ", అనంతరం విక్ర[illegible] శివ స్తుతి చేశారు. గురుప్రసాద్ 'బాబా [illegible] వందనం... సాయిబాబా" అంటూ బాబా[illegible] స్తుతించి "తిరుమల వాసా" అం[illegible] శ్రీని[illegible] సుని కీర్తించారు. వినాయక్‌రాజ్ సాయిరా[illegible]

అంటూ సాయిబాబాను స్తుతించి మధు[illegible] గీతాలు ఆలపించి భక్తులను పరవశింపచే[illegible] రు. 'భక్తి గీతామృత' సుధ'కు శ్రీ వి.విక్ర[illegible] యాదవ్ [ఆర్గాన్] గురుప్రసాద్ [వేణువు], [illegible] టి.బాలకామేశ్వరరావు [మాండలిన్], వైసు[illegible] ర్శన్‌రెడ్డి [తబలా], శ్రీ సి.వినోదకుమార్ [[illegible] లక్] సహకారం అందించి రక్తి కట్టించార[illegible]

ఈనాడు

మైమరిపించిన 'భక్తిగీతా మృతసుధ'

మెహిదీపట్నం, జూలై 4 (న్యూస్‌టుడే): భారతీయ సంస్కృతి అఖండ జ్యోతిర్మయమై, ఆనందభరితమై, హృదయాలను రంజింపచేస్తుందనే పరిపూర్ణ విశ్వాసంతోనే శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు చేపట్టినట్లు వై.సుదర్శనరెడ్డి తెలిపారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని శనివారం రాత్రి వెంకటేశ్వరదేవాలయం, దేవునికుంటలోని గీతాజ్ఞానమందిర ఆవరణలో 'స్వరాంజలి' నిర్వహించిన 'భక్తిగీతామృతసుధ' కార్యక్రమములో ఆయన ప్రసంగించారు.

త్యాగయ్య, క్షేత్రయ్య, అన్నమాచార్యులు, రామదాసు, కబీర్‌దాస్, మీరా మరెందరో అజ్ఞాతకవుల, విద్వాంసుల గీతాల స్వరాలను యేర్చికూర్చి స్వరాంజలిగా సమర్పిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమములో తొలిగా పి.వి.సుబ్బారావు తన స్వరగానంతో గణపతిని స్తుతించి ఎమ్.ఎస్.రామారావు 'సుందరకాండ'లోని కొన్ని గీతాలను ఆలపించి శ్రోతల మన్ననలందుకున్నారు. పి.శంభుప్రసాద్ 'ఏడుకొండల పైకి ఎక్కాలి' అంటూ శ్రీనివాసుని స్తుతిస్తూ రసజ్ఞుల హృదయాలను దోచుకున్నారు. టి.బాలకామేశ్వరరావు సుమధుర కంఠంతో 'అదిగో అల్లదిగో శ్రీహరి వాసము' అంటూ అన్నమాచార్య గీతాలను వినిపించారు. విక్రమ్ 'జయఓం జయఓం' అంటూ పరమశివుని స్తుతి ఆలపించారు. గురుప్రసాద్ 'బాబాకి దే వందనం' అంటూ సాయిబాబా భక్తిగీతాలను గానం చేశారు. భక్తి పారవశ్యంలో కొనసాగిన 'స్వరాంజలి' కార్యక్రమానికి వి.విక్రమ్‌యాదవ్ ఆర్గాన్, గురుప్రసాద్ ఫ్లూట్, టి.బాలకామేశ్వరరావు మాండోలిన్, వై.సుదర్శన్‌రెడ్డి తబలా, సి.వినోద్‌కుమార్ డోల్కిపై సహకారం అందించారు.

SWARANJALI
(Regd. No. 1774 of 19
44/3 RT, Vijayanagar Co
Hyderabad-500 457 Ph.PP: 2